# ప్రజా తపన

prajathapana.com

News that matters




గమ్యం తెలియక, నియంత్రణ లేని మనస్సు మనల్ని పతన మొందిస్తుంది. అధోగతి పాలు చేస్తుంది. నిగ్రహంతో, లక్ష్యం వైపు సాగిపోయే మనస్సు విముక్తిని ప్రసాదించి విజయ శిఖరాలను అధిరోహింప చేస్తుంది.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 13 ఆదివారం 19 ఫిబ్రవరి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# శివ..శివ..నామస్మరణ




మహాశివరాత్రి పర్వదినం ఘనంగా జరుగుతోంది. ఏ శివాలయం చూసిన భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజాము నుంచే భక్తులు శివయ్యకు ప్రత్యేక పూజలు చేసేందుకు ఆలయాలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ శైవక్షేత్రాలు మహాశివరాత్రి శోభను సంతరించుకున్నాయి. శుక్రవారం రోజు నుంచే చాలా మంది భక్తులు ఆలయాలకు తరలి వెళ్తున్నారు. అయితే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు ఆలయ కమిటీలు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని బాసర సరస్వతీ క్షేత్రం, ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం, మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట, జోగులాంబ గద్వాల జిల్లాలోని జోగులాంబ ఆలయం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి, కోటగుళ్లు, ములుగు జిల్లాలోని రామప్ప ఆలయాల్లో భక్తులు కిటకిట లాడుతున్నారు.మహబూబాబాద్ జిల్లాలోని కురవి వీర భద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర స్వామి, వరంగల్ లోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి, కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర ఆలయం, నల్గొండ జిల్లా మేళ్ల చెరువులోని స్వయంభూ శంభు లింగేశ్వరాలయం, నార్కట్ పల్లి మండలం చెరువు గట్టులోని పార్వతీ జడల రామ లింగేశ్వరాలయం, దామచర్ల మండలంలోని వాడపల్లి శైవాలయం, నల్గొండలోని పానగల్లు చాయా సోమేశ్వరాలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబు అయ్యాయి. కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం శివరాత్రికి ఒకరోజు ముందు నుంచే శివ నామ స్మరణతో మార్మోగుతుంది. శివాలయాల్లో భక్తుల రద్దీ కారణంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు, చోరీలు జరగకుండా పోలీసలు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికనీ గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరిలో ప్రేమ, ఆప్యాయత, సోదరభావం వెల్లవిరియాలని గవర్నర్ ఆకాంక్షించారు. వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే వేడుకల్లో మొదటి రోజు శుక్రవారం శివనామస్మరణతో పట్టణం మార్మోగింది. స్వామివారి గర్భాలయంలో జరిగే అభిషఏక పూజలను రద్దు చేశారు. శని, ఆది వారాల్లో భక్తులందరికీ లఘు దర్శనమే కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శివార్చ వేడుకలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, కప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుతో కలిసి శ్రీ పార్వతీపురం రాజరాజేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మహాశివరాత్రి జాతర కోసం ఏపీ, హైదరాబాద్ నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం వేములవాడ ఆలయ అధికారులు హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. నేరుగా రాజన్న ఆలయ చెరువు ప్రాంతంలో దిగేందుకు ఏర్పాట్లు చేశారు. నల్గొండ జిల్లా మేళ్లచెర్వులోని స్వయంభూ శంభులింగేశ్వరాలయం, నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో పార్వతి జడల రామలింగేశ్వరాలయం, దామచర్ల మండలం వాడపల్లి శైవాయం, నల్గొండలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయం శివరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాటు చేశారు. కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం శివరాత్రికి ఒకరోజు ముందు నుంచే శివనామంతో మారుమోగుతోంది. శివాలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మల్లన్నను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి పది గంటల సమయం పడుతుంది. సుమారు మూడు లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. రాత్రి 10.30 గంటలకు పాదాలంకరణ అనంతరం స్వామివారికి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. హరహర శంభో మంత్రోచ్చారణలతో దక్షిణ కాశీ మారుమోగుతోంది. చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి


(మిగతా 2లో)


# కాంగ్రెస్ చేసిన తప్పులే జగన్ చేస్తున్నారు

**రాజమండ్రి :**



అనపర్తిలో చంద్రబాబును అడ్డుకోవడం వైసీపీకి మైనస్ అవుతుందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్ నుంచి లోకేశ్ వరకూ పాదయాత్రలు చూశానన్న ఆయన... నిన్న చంద్రబాబును అడ్డుకున్న పరిస్థితి ఎప్పుడూ చూడలేదన్నారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే ఉంటాయన్నారు. నాడు కాంగ్రెస్ జగన్ ను జైలుకు పంపడం వల్ల ముఖ్యమంత్రి అయ్యారని గుర్తుచేశారు. సరిగ్గా ఇదే రోజున తొమ్మిదేళ్ల క్రితం లోక్ సభలో అన్యాయంగా ఆంధ్రప్రదేశ్ ను విభజించారన్నారు. సుప్రీంకోర్టులో ఈనెల 22న విభజన కేసుపై వాయిదా ఉందని ఉండవల్లి అన్నారు. ఇంకా నాలుగు రోజులు సమయం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ వేయాలని, ఇదే లాస్ట్ ఛాన్స్ అని గుర్తుచేశారు. నా వాదన సరైందని సజ్జల అన్నారని ఉండవల్లి తెలిపారు. కేంద్రంపై పోరాటం చేస్తేనే విభజన హక్కులు సాధిస్తామన్నారు.

12 కెమెరాలు ఒక్కసారే పాడైపోయాయి

"ఇదే రోజు తొమ్మిదేళ్ల క్రితం లోక్ సభ తలుపులు మూసేసి, టెలికాస్ట్ ఆపేసి, ఆంధ్రా ఎంపీలను సస్పెండ్ చేసి ఎంత మంది అనుకూలం, వ్యతిరేకం అనేది తెలియకుండా భారతదేశం చరిత్రలో పాసైపోయింది అని ప్రకటించిన మొట్టమొదటి బిల్లు ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లు. నేను అప్పటి నుంచి చెబుతూనే ఉన్నాను. ఈ బిల్లు పాస్ అవ్వలేదు. ఏదైనా బిల్లు పాస్ అవ్వాలంటే ముందు దానిపై చర్చ జరగాలి. ఎంతమంది అనుకూలం, వ్యతిరేకం అనే స్పీకర్ అడగాలి. 367 ఆర్టికల్ స్పీకర్ వాడుకుని డివిజన్ పెట్టలేదు. అలాగే లైవ్ టెలికాస్ట్ ఆగిపోయిందని చెప్పింది కూడా మొట్టమొదటి సారి ఇదే. ఈ బిల్లు చర్చ జరిగినప్పుడు మాత్రమే 12 కెమెరాలు పాడైపోయాయి. ఆ తర్వాత వెంటనే రిపేర్ అయిపోయింది. ఈ విషయంపై చాలా మంది పిటిషన్ వేశాం. ఈ బిల్లులో పోలవరం, ప్రత్యేక హోదా కూడా ఉంది. ఈ బిల్లుపై సమాచార హక్కు కింద వివరాలు అడిగితే సెక్షన్ 8 ప్రకారం సమాచారం ఇవ్వలేమని చెప్పారు. ఈ బిల్లుపై కోర్టుకు వెళ్తే తొమ్మిదేళ్ల తర్వాత వింటాం అన్నారు. " - ఉండవల్లి అరుణ్ కుమార్ "అదానీ వ్యవహారంపై విచారణ జరగాలి. మోదీ అధికారంలోకి వచ్చే టైంకి 609వ స్థానంలో అదానీ ఉన్నారు. 2020 నాటికి అదానీ ఆస్తి పెరిగి 4వ స్థానానికి వచ్చారు. డిసెంబర్ 2021 లో ఆస్ట్రేలియా నుంచి అదానీ బొగ్గు దిగుమతి చేసుకుంటున్నారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత భారత ప్రభుత్వం బొగ్గుపై దిగుమతి సుంకాన్ని 2.5 శాతం నుంచి జీరో చేసేసింది. బొగ్గుపై దిగుమతి చేసుకుంటే ఎటువంటి సుంకం కట్టక్కర్లేదని ప్రకటించింది. ఆ తర్వాత కోల్ ఇండియాను భారత ప్రభుత్వం 12 మి.టన్నుల బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఆదేశించింది. అదే రోజు అదానీకి


(మిగతా 2లో)


# కనీవినీ ఎరుగని మహా యజ్ఞమిది

**- కేంద్రమంత్రి సమచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్**

**- విశాఖ శారదాపీఠం ఆహ్వానంతో యజ్ఞానికి మంత్రి దంపతులు**

**- కురుక్షేత్రలో కొనసాగుతున్న లక్ష చండీ మహా యజ్ఞం**

**- శివరాత్రి సందర్భంగా యాగశాలలో ప్రత్యేక పూజలు**



**కురుక్షేత్ర**

అతి సనాతనమైన భారత వైదిక చరిత్రలోనే కనీవినీ ఎరుగని మహ యజ్ఞం కురుక్షేత్రలో నిర్వహిస్తుండటం గర్వకారణమని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. శంకరాచార్య సంప్రదాయ పీఠాల్లో గుర్తింపు పొందిన విశాఖ శ్రీ శారదానీఠం దీన్ని పర్యవేక్షించడం, అందులో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని తెలిపారు. కురుక్షేత్ర వేదికగా గుంతి ఆశ్రమం నిర్వహణలో చేపట్టిన శ్రీ లక్ష చండీ మహాయజ్ఞంలో శనివారం శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ స్వరూపానందేంద్ర స్వామి పర్యవేక్షణలో యజ్ఞం పరిపూర్ణమవుతుందని అన్నారు. అమ్మవారి ఆదేశం ఉంటే తప్ప ఇంత బృహత్తర కార్యక్రమం చేపట్టడం సాధ్యం కాదని తెలిపారు. యజ్ఞభూమిని సందర్శించినపుడు విశేష అనుభూతి పొందానని, ఖచ్చితంగా జీవితంలో ఎన్నో మార్పులు జరుగుతాయని ఆశిస్తున్నా అని అన్నారు. ఏకకాలంలో రుద్రం పలికిన 2200 బ్రాహ్మణులుశివరాత్రి పర్వదినం సందర్భంగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల పీఠార్చన నిర్వహించారు. యజ్ఞభూమిలో చేపట్టిన ఈ ప్రత్యేక పూజలో 2200 మంది బ్రాహ్మణులు పాల్గొన్నారు. వారంతా ఏకకాలంలో రుద్రం చదువుతుంటే కురుక్షేత్ర ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మార్మోగింది. 8వ రోజు యజ్ఞంలో భాగంగా 6976 చండీ పారాయణ హోమాలను నిర్వహించారు. అలాగే పది వేల సార్లు శివ పంచాక్షరీ హోమాలను కూడా పూర్తి చేసారు. గుంతి మాతతో పాటు పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# నిబద్ధతలో ఆనందం వెతుక్కొంటే మనిషి ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు

**ప్రజాతపన :**

**(కిరణ్ ప్రభగారితో ముఖాముఖి)**

**దేశంకానీ దేశంలో తెలుగు సాహిత్యానికి 'టాకీ షో' ద్వారా ఎనలేని సేవచేస్తున్నా కిరణ్ ప్రభా గారు చాలా ఏళ్ళ తర్వాత మాతృభూమికి వచ్చిన సందర్భంలో హైద్రాబాద్ విశ్వవిద్యాలయం పరిశోధకులగా మాతో సాహిత్య చర్చలు చెయ్యడానికి ఎంతో ఆసక్తి కనబరిచారు. ఎన్నో విషయాల గురించి చర్చ చేశాము. అందులో భాగంగా మేము అడిగిన కొన్ని ప్రశ్నలకు ఎంతో ఓపికతో సమాధానాలు చెప్పారు. వాటిని సాహితీ ప్రేమికులతో పంచుకోవడమే ఈ ముఖాముఖి ముఖ్య ఉద్దేశ్యం.**



**1.టాకీ షో ఆలోచన ఎలా కలిగింది? స్ఫూర్తి ఎక్కడ?**

సహజంగా కలిగిన ఆలోచన. దూర దేశంలో ఉన్నా సాహిత్యంపై అభిలాష తగ్గక పోవడమే కారణం అనుకొంటా. బాల్యం నుండే కొంత అనారోగ్య కారణంవాల్ల పుస్తకాల మోజులో పడ్డాను. అదే నన్ను టాకీ షో వరకు నడిపిందని అనుకోవచ్చు. స్ఫూర్తి అంటూ ప్రత్యేకించి నా జీవితంలో ఎక్కడా ఏమీ లేదు.

**2.మీ కుటుంబ నేపథ్యం గురించి ?**

కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళం దగ్గర ఉన్న పపవినాశనం మావూరు. నాన్న పూర్ణ చంద్ర రావు. అమ్మ వెంకట సుబ్బమ్మ. మేము నలగురం. ఇద్దరు అక్కలు. ఒక అన్న. వీళ్ళు ముగ్గురు నాన్న చొరవతో ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. పేరుకు అగ్రకులం అయిన పేద మధ్యతరగతి కుటుంబం. కేవలం మా అమ్మానాన్నల తపనవల్లే మేము ఈ స్థాయిలో ఉన్నాం. నా జీవితం మొత్తం మీద మా నాన్నగారి ప్రభావం ఎప్పటికి తగ్గనిది.

**3.మీ విద్యాభ్యాసం ఎలా నడిచింది ?**

మా గ్రామానికి దగ్గరలో ఉన్న శ్రీకాకుళంలో ప్రాథమిక విద్యాభ్యాసం నడిచింది. ఇంటర్ కోసం బందరు (మచిలీపట్నం) వెళ్లాను. మాతోనే మొదటి Ssc మొదటిది ఇంటర్మీడియట్ ప్రారంభం చేశారు. ఇంగినీరింగ్ లో సీటు వచ్చినా అప్పటి అర్థికలేమి వల్ల డిగ్రీలో(బి.యస్సీ) జాయిన్ అయ్యాను. ఇంటర్లో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంక్ రావడంతో ఏడాదికి 1500 వచ్చేది అదికూడా ఏడాది చివర్లో వచ్చేది. అందకు ముందు చేసిన అప్పులు తీర్చడం అలా డిగ్రీ పూర్తి చేశాను. ఉన్నత విద్యకై ఆంధ్రా యూనివర్సిటీలో చేరాను. అక్కడ ఉన్నప్పుడే నా లోని రచయితకు కొంత పదును దొరికింది.

**4.టాకీ షో కోసం దత్తాంశసేకరణ ఎలా చేస్తారు?**

అందరిలానే ఆ సమయంలో వచ్చిన పుస్తకాలు, వార్తాపత్రికలు, ఆ కాలం వ్యక్తులు, లేని పక్ష్యంలో అందుబాటలో ఉన్న వారసులను కలవడం మాట్లాడడం మొదలైన పద్ధతుల్లో సమాచార సేకరణ చేస్తాను. వాటిని ఒక క్రమవరసలో (%ష్ప్రతీశీఅశీశ్రీశీస్త్రఎ%)రాసుకొని నాదైన కోణంలో విశ్లేషణ చేస్తాను. ఈ ప్రయాణంలో ఎందరో నిస్వార్థంగా సమాచారం అందించడానికి ముందుకు వచ్చారు. ఇంత ప్రామాణికత సంతరించుకోవవాదం వెనుక వారి సాయం ప్రధానకారణంగా చెప్పుకోవచ్చు.

**5.శ్రోతలు నుంచి ఏ విధమైన ప్రతిస్పందన వస్తుంది?**

నేను నిస్స్వార్థంగా చేస్తున్న పనికి శ్రోతల నుంచి ఎంతో ఆదరణ, అభిమానులు అందుతున్నాయి. నేను పడిన కష్టం వాళ్ళ ప్రతిస్పందనతో ఆనందంగా మారుతుంది. సాహిత్యం అభిలాష కలిగిన యువత దగ్గరనుంచి వృద్ధుల వరకు నా టాకీ షో ఆదరిస్తూ ఉండడం చాలా సంతృప్తినిస్తుంది.

**6.ఈ టాకీ షో నిర్వహణకు ఏవిధమైన సాంకేతికతను వాడుతారు?**

నిజానికి అదే ప్రశ్నను చాలా మంది అడుగుతారు. నేను ఏదో పెద్ద పెద్ద పరికరాలు వినియోగిస్తున్నాను అనుకొంటారు. వాస్తవానికి ఏవిధమైన పరకరాలు వాడట్లేదు. కేవలం నా వ్యక్తిగత గదిలో కంప్యూటర్ దానికి అనుబందంగా స్పష్టంగా వినపడడానికి ఒక మైక్ మాత్రామే వినియోగిస్తా. ఎక్కడైనా ఉచ్చారణ స్పష్టత లోపిస్తే తిరిగి చెప్పడం, ఇతరఇబ్బందికర శబ్దాలు ఉంటే వాటిని తొలగించే ప్రయత్నం మాత్రమే చేస్తా అంతకు మించి మరే ఇతర ప్రత్యేక సాంకేతికతను వినియోగించడం లేదు. ఈ విషయం చెబితే ఎవరు పెద్దగా నమ్మరు. కానీ ఇదే నిజం.

**7.చాలామంది పరిశోధకులకు, సినిమావాళ్లకు మీ టాకీ షోలు ఆకారాలుగా నిలుస్తున్నాయి. వాళ్ళు ఏమైనా మిమ్మల్ని సంప్రదించడం జరుగుతుందా?**

సంప్రదించడంలో సాహిత్య పరిశోధకులు తక్కువ. సినిమావాళ్ళు ఎక్కువ. కొంతమంది సంచారం కోసం. మరికొంత మంది అప్పటి సాంఘీక పరిస్థితులు, వ్యవహారాల గురించి తెలుసుకొందామన్న కోణంలో సంప్రదించడం. చర్చలు చెయ్యడం వంటివి జరుగుతున్నాయి. మరికొంత మంది ఏకంగా సినిమా స్క్రిప్ట్ రాయి అన్న ప్రస్తావన కూడా తెచ్చారు. కానీ ప్రస్తుతానికి అంత ఆసక్తి లేదనే చెప్పాలి. నేను చెప్పే దాంట్లో పరిశోధకులు,ఔత్సాహిక సినిమావాళ్ళు సంప్రదించేంత ప్రామాణికత ఉందోలేదో తెలీదు కానీ చెబుతున్నదానికి ఆధారాలు మాత్రమే తప్పక చూసుకొంటా.

**8.ఉద్యోగ, కుటుంబ జీవితంలో ఈ పనులకు ఏ విధమైన సమయపాలన ఏర్పాటు చేసుకొంటారు?**

క్రమశిక్షణ, నిబద్ధత ఉంటే ఎన్ని పనులు చెయ్యడానికైనా సమయం దొరుకుతుంది. నాకు బాల్యం నుంచి ఆ క్రమశిక్షణ, నిబద్ధత అలవడింది. ఎందుకు కూడా మా నాన్నే ప్రధాన కారణం. వారం వారం ఒక టాకీ శ్రోతలకు అందించాలన్న లక్ష్యానికి ఒక నెల ముందే ప్రణాళిక వేసి ఉంచుకొంటారు. అనుకొన్నవి ఇప్పటికి అప్లోడ్ చెయ్యడంలో ఎప్పుడు సమయం తప్పలేదు. నిబద్ధతలో ఆనందం వెతుక్కొంటే మనిషి ఎన్నో అద్భుతాలను సృష్టించగలడు. ఇలాంటి కేవలం నామమాత్రమే.

**9.ఈ టాకీ షో ద్వారా కిరణ్ ప్రభా సాధించింది. పోగొట్టుకొంది ఏంటి అని అడిగితే ఏం చెబుతారు?**

వేల కట్టలేని స్నేహ సంపద. ఎన్నో అపరిచిత ఆత్మీయుల ప్రేమానురాగాలు. సరదాగా మొదలుపెట్టింది. ప్రాంతాలకతీతంగా ఎల్లలు దాటి అన్ని వర్గాల సాహితీ అభిమానులకు దగ్గర కావడం. వీటివల్ల కలిగిన సంతృప్తి. టాకీ షో ద్వారా నేను సాదించింది. మరోవైపు ఎక్కువ సమయం వీటిలోనే గడపడం ద్వారా కుటుంబానికి కేటాయించవలసినంత సమయం కేటాయించలేకపోయాను. కొన్ని ప్రదేశాలని వెళ్ళలేకపోవడం, కొన్ని శుభకార్యాలు అందుకోకపోవడం కొంత మేరకు వ్యక్తిగత సమయం... ఇలా టాకీ షో ద్వారా నేను కోల్పోయినవి అనను కానీ అందుకోనివీ అనుకోవచ్చు. ఏది ఏమైనా నేను పొందుతున్న సంతృప్తి ముందు ఇవన్నీ తక్కువగానే భావిస్తా.

10. భావి ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా?

పెద్దగా దీర్ఘకాలిక ప్రణాళికలంటూ ఏమీ లేవు. ప్రస్తుతానికి పుచ్చలపల్లి సుందరయ్య గారి మీద ఎక్కువ టాకీ షోలు చెయ్యాలని ఎప్పటినుంచో ఉన్నది. అమెరికా వెళ్ళాక పని ప్రారంబించాలన్న అన్న ఆలోచనతో మాత్రమే ఉన్నా.

**ఘనపురం సుదర్శన్,**
**మాడా గణేష్,**
**హెచ్. మధు సూధన్ రెడ్డి,**
**సారిపల్లి నాగరాజు,**
**బి. మదన మోహన్ రెడ్డి.**
**9000470542**
**పరిశోధక విధ్యార్థులు, హైదరాబాదు విశ్వవిద్యాలయం.**

# శివ..శివ..నామస్మరణ

( మొదటిపేజీ తరువాయి)



వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. స్వర్ణముఖి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు స్వామి అమ్మవార్ల సేవలో స్నానాలు చేస్తున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. చిత్తూరు జిల్లా కమ్మసంద్రలోని శ్రీకోటి లింగేశ్వరాలయం ఆధ్యాత్మిక సౌందర్యంతో శోభిల్లుతోంది. శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని పూర్తిగా పునరుద్ధరించారు. 108 అడుగుల మహా శివలింగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.పల్నాడు జిల్లా కోటప్పకొండలో మహా శివరాత్రి సందడి మొదలైంది. తిరునాళ్లకు ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉండటంతో విద్యుత్ ప్రభాస్ కోటప్ప కొండకు బయలుదేరాడు. నరసరావుపేట మండలం గురవాయిపాలెంలో హరహరో కోటయ్య, చేదుకో కోటయ్య అంటూ కొండపైకి విద్యుత్ దీపాలు వెలిశాయి. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా కొత్త రూట్లు ఏర్పాటు చేశామన్నారు. వినుకొండ, నరసరావుపేట నుంచి కొండ వెళ్లే ఆర్టీసీ బస్సులు పెట్లూరివారి పాలెం మీదుగా, కొండ నుంచి వినుకొండ వెళ్లే బస్సులు పమిడిమర్రు, జేఎన్టీయూ మీదుగా వెళ్లాలని అధికారులు సూచించారు.పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పంచారామాలు శ్రీక్షీరరామలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీసోమేశ్వర జనార్ధనస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ముందు భక్తులు బారులు తీరారు. శివుడికి బిల్వార్చన పూజ, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలు, నీటి పందిళ్లు, ప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేశారు.శివరాత్రి సందర్భంగా పవిత్ర గోదావరి తీరం శివనామస్మరణతో మారుమోగింది. విశాఖ, విజయనగరం జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన శివభక్తులతో రాజమండ్రి రద్దీగా మారింది. పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు గోదావరి జెట్టీలకు పోటెత్తడంతో రాజమహేంద్ర వరంలోని కోటిలింగాలరేవు, పుష్కరాలరేవు, వీఐపీఘాట్, మార్కెండేయస్వామి రేవు, ఇసుక రేవులు భక్తులతో కిటకిటలాడాయి.మరోవైపు కోట గుమ్మంలోని శివాలయంతోపాటు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పంచరామక్షేత్రాల్లో ఒకటైన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు శ్రీక్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కాంగ్రెస్ చేసిన తప్పులే జగన్ చేస్తున్నారు

( మొదటిపేజీ తరువాయి)

8 వేల కోట్ల ఎన్టీపీసీ ఆఫర్ ఇచ్చింది. దీన్ని క్రోనీ క్యాపిటలిజమ్ అంటారు. ఒక్క శాతం ఇండియన్స్ దగ్గర 42 శాతం ఆదాయం ఉంది. " - మాజీ ఎంపీ ఉండవల్లి "రాజశేఖర్ రెడ్డి, షర్మిల, జగన్, చంద్రబాబు, లోకేశ్ పాదయాత్రలు జరిగాయి. అయితే ఏ పాదయాత్రలోనూ నిన్న అనపర్తిలో జరిగిన ఘటనలు చూడలేదు. ఇందిరా గాంధీని కూడా ఇలాగే చేసి జైలు పెట్టారు. దీంతో ఆమె మళ్లీ ప్రధాని అయ్యారు. జగన్ మోహన్ రెడ్డిని జైలు పెట్టడం అనేది కాంగ్రెస్ పార్టీ చేసినటు వంటి అదిపెద్ద తప్పు. తుడిచేయలేనటువంటి తప్పు. ఆ తప్పు వల్లే జగన్ పై ప్రజల్లో సింపథీ వచ్చింది. రాజకీయాల్లో ఆత్మహత్యలే ఉంటాయి. దీన్ని అధికారంలో ఉన్నవాళ్లు గుర్తుపెట్టుకోవాలి. చంద్రబాబు అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తారు. నిన్న జరిగిన సంఘటనలు వైసీపీకి మైనస్ అవుతాయి." - ఉండవల్లి అరుణ్ కుమార్

# వేములవాడలో జాతర శోభ

**వేములవాడ**



దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధమైంది. జాతర ఏర్పాట్లతో వేములవాడ పట్టణం నూతన శోభను సంతరించుకుంది. వేడుకలకు వచ్చే భక్తులకు దాదాపు 3కోట్ల 30లక్షలతో అధికార యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి వేములవాడలో మూడు రోజుల పాటు మహా శివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా జరగనున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు.దాదాపు 3 నుంచి 4 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా ఉండటంతో ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్తు కాంతులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో రాత్రి సమయంలో ఆలయ పరిసరాలు విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి. ధర్మగుండంలో కొత్త నీటిని నింపడమే కాకుండా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆలయం తగు ఏర్పాట్లు చేశారు. గుడి చెరువులో శివార్చన కార్యక్రమం చేయడానికి వేదిక సిద్ధ చేశారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో సుందరీకరించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# నెల్లూరులో రివెంజ్ పాలిటిక్స్

**నెల్లూరు :**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వేదాయపాలెం పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. అక్కడి సిబ్బందితో మాట్లాడారు, వారు తమకు సమాచారం లేదన్నారు. చివరకు ఆయన పోలీస్ స్టేషన్లోనే కూర్చున్నారు. డీఎస్పీతో మాట్లాడి ఆయన వద్ద క్లారిటీ తీసుకున్నాకగానీ వెనుతిరగలేదు కోటంరెడ్డి .అనుకున్నంతా అయింది, నెల్లూరులో రివేంజ్ పాలిటిక్స్ మొదలయ్యాయ. 4 నెలల క్రితం జరిగిన ఓ ఘటనలో ఇప్పుడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరుడు తాటి వెంకటేశ్వర్లుని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే కోటంరెడ్డి వేదాయపాలెం పోలీస్ స్టేషన్ కి చేరుకున్నారు. అక్కడే డీఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. కావాలనే తన అనుచరులను అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. 24 గంటల్లో తాటి వెంకటేశ్వర్లుని కోర్టులో హాజరుపరచకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. తనతోపాటు వచ్చేవారంతా అన్నిటికీ తెగించే వస్తున్నారని, అరెస్ట్ లకు ఎవరూ భయపడబోరన్నారు ఎమ్మెల్యే కోటంరెడ్డి.నెల్లూరు రూరల్ పరిధిలో కోటంరెడ్డి అనుచరులు అరెస్ట్ అయిన ఘటన ఇది రెండోది. ఇటీవల సయ్యద్ సమి అనే మైనార్టీ నేతను హత్యాయత్నం కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. సయ్యద్ సమి కోటంరెడ్డి అనుచరుడే అయినా ఆయన అరెస్ట్ అయిన కేసు మాత్రం వేరే. బారాషహీద్ దర్గాలో మరో మైనార్టీ నేతల, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అనుచరుడిపై సమీ కత్తితో దాడికి పాల్పడటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు తాటి వెంకటేశ్వర్లుని అరెస్ట్ చేయడంతో కలకలం రేగింది.తాటి వెంకటేశ్వర్లు, రూరల్ ఎమ్మెల్యే



కోటంరెడ్డికి ప్రధాన అనుచరుడు. గత ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ ఆయనకు దక్కకపోయినా ఆయన ఎమ్మెల్యేని వదిలిపెట్టలేదు. వైసీపీ నగర పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన, కోటంరెడ్డితోపాటే బయటకు వచ్చేశారు. సౌమ్యుడిగా పేరున్న తాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర స్వామి మాలధారణలో ఉన్నారు. ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడంతో రూరల్ లో కలకలం రేగింది.మిగతా అనుచరులను భయపెట్టడానికే ఇలా అరెస్ట్ లు చేస్తున్నారంటూ మండిపడ్డారు కోటంరెడ్డి. అరెస్ట్ లతో ఎవరినీ బెదిరించలేరని, భయపెట్టలేరని ఆయన మండిపడ్డారు. అరెస్ట్ లు చేసుకున్నా, బెదిరింపులకు పాల్పడ్డా, అనుచరులంతా తనతోపాటే ఉంటారని, వారికి రక్షణగా తాను ఉంటానని చెప్పారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీని వదిలి బయటకు వచ్చిన తర్వాత దాదాపుగా చాలామంది ఆయన వెంట బయటకు వచ్చారు. అయితే రూరల్ విషయంలో సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. కోటంరెడ్డితోపాటు పార్టీ కేడర్ బయటకు వెళ్లకూడదని ఆయన స్థానిక నేతలకు ఆదేశాలిచ్చారు. ఎంపీగా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా ప్రకటించడంతోపాటు, ఆయనకే ఇన్ చార్జ్ పోస్ట్ ఇచ్చారు. అక్కడ ఆదాల తన వర్గాన్ని ఏర్పాటు చేసుకునే అకాశమిచ్చారు. ఆదాల ఆధ్వర్యంలో రూరల్ సమస్యలన్నీ పరిష్కరించేందుకు కూడా సీఎం జగన్ హామీ ఇచ్చారు. అనుకున్నట్టుగానే ఆదాల నియోజకవర్గంలో కలియదిరిగేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కార్పొరేటర్లందర్నీ తనవైపు తిప్పుకోబోతున్నారు. రూరల్ సమస్యలపై సమీక్షలు నిర్వహించారు. త్వరలో గడప గడపకు ఆయన ఆధ్వర్యంలో కార్యక్రమాలు మొదలు కాబోతున్నాయి. ఈలోగా ఈ అరెస్ట్ లతో కలకలం రేగింది.

# ఏపీలో సారధుల వార్


**విజయవాడ:**

ఎన్నికల దగ్గర పడుతున్న వేళ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు సరికొత్త పంథాలో సాగుతున్నాయి. ఇన్నాళ్లు గ్రామాల యూనిట్‌గా రాజకీయాలు జరిగేవి. ఇప్పుడు అది కాస్త కుటుంబాలను యూనిట్‌గా తీసుకొని పాలిటిక్స్‌ను స్టార్ట్ చేస్తున్నాయి పార్టీలు. వైసీపీ గృహసారథుల పేరుతో ప్రజల ముంగిటకు వెళుతుంటే ఇప్పుడు దానికి పోటీగా సాధిక సారథుల పేరుతో తెలుగుదేశం ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తోంది. ఇలాంటి వ్యవస్థలను 2014లోనే టీడీపీ తీసుకొచ్చింది. అప్పట్లో జన్మభూమి కమిటీలు ప్రవేశ పెట్టింది. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు అందేలా చూడాలన్నది ఆ కమిటీ ముఖ్య ఉద్దేశం. అయితే వాళ్లకు ఎలాంటి జీతభత్యాలు లేకుండా పని చేయాల్సి వచ్చింది. దీంతో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారు. వాళ్ల అక్రమాలతో ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చారు. 2019లో టీడీపీ ఓటమిలో ఈ కమిటీ పని తీరు కూడా ప్రధాన కారణమైంది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ... గ్రామ వాలంటీర్లు, వార్డు వాలంటీర్ల పేరుతో కొత్త వ్యవస్థను తీసుకొచ్చింది. ప్రతి యాభై కుటుంబాలకు వాలంటీర్‌ను పెట్టారు. ప్రభుత్వం నుంచి నెలకు ఐదు వేల వేతనం ఇస్తూ పని చేయించుకుంటున్నారు. వీళ్ల నియామకానికి అధికారికంగా నోటిఫికేషన్ ఇచ్చి స్థానికంగా ఉండే వాళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ వ్యవస్థపై కూడా చాలా ఆరోపణలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఆరోపణలు సవరించుకుంటూ ప్రభుత్వం ఆ వ్యవస్థ కళ్లూ చెవుళ్లుగా భావిస్తోంది. ప్రతి ఏటా వాళ్లలో ఉత్తమ పని తీరు కనబరిచిన వాళ్లను సన్మానిస్తోంది. వాలంటీర్ వ్యవస్థ అధికారికంగా ప్రభుత్వం తరఫున పనిచేయాలి. అందుకే పార్టీ పథకాలను, ప్రణాళికలు చెప్పేందుకు వైసీపీ గృహసారథులు అనే వ్యవస్థను తీసుకొచ్చింది. దీని నియాకమ ప్రక్రియ వేగంగా చేస్తోంది. వాంలటీర్‌కు సమానంగా ఈ గృహసారథులను నియమించాలని వైసీపీ భావిస్తోంది. ప్రభుత్వం తరఫున వాలంటీర్‌లు కార్యక్రమాలు చేపడితే... పార్టీ తరఫున గృహసారథులు పార్టీ తరఫున కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రతి ఫ్యామిలీతో మాట్లాడేందుకు ఈ గృహసారథులను వైసీపీ వాడుకోనుంది. ప్రతి కుటుంబంతో పది నుంచి పదిహేను నిమిషాలు మాట్లాడి.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తీసుకొచ్చిన పథకాలు, రాష్ట్రంలో, ఆయా కుటుంబాల్లో వచ్చిన మార్పులు, గతంలో ఉన్న దుస్థితి వివరిస్తారు. ప్రతి ఓటు తమకే పడేలా ప్లాన్ చేస్తారు. వైసీపీ తీసుకొచ్చిన గృహ సారథులకు కౌంటర్‌గా తెలుగుదేశం సాధికారిక సారథులు తీసుకొస్తోంది. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో ఉన్న చంద్రబాబు ఈ వ్యవస్థ గురించి వివరించారు. తాము తీసుకొస్తున్న వ్యవస్థలో మహిళల కోసం మహిళను, పురుషులతో మాట్లాడేందుకు పురుషులను నియమించబోతున్నట్టు వివరించారు. వీళ్లు కూడా ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం ఇస్తున్నది ఎంతా... తీసుకుంటున్నది ఎంతా అనేది వివరించనున్నారు. ఇలా వైసీపీ, టీడీపీ మధ్య సరికొత్త వార్ మొదలైనట్టు కనిపిస్తోంది. ప్రతి కుటుంబంలో ఉన్న ఓట్లను టార్గెట్‌గా చేసుకొని రెండు పార్టీలు సరికొత్త కార్యక్రమాలు తీసుకొచ్చాయి. దీంతో రాజకీయం ఎలా ఉండబోతుందనే ఆసక్తి నెలకొంది.

# శంకుస్థాపన లేకుండానే...బందరు పోర్టు పనులు

**విజయవాడ :**

బందరు పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన త్వరలోనే ఉంటుందని గతంలోనే పార్లమెంట్ సభ్యులు బాలశౌరి ప్రకటించారు. అయితే ఈ విషయంలో పునరాలోచన చేసిన ఆయన ఇక పనులకు శంకుస్థాపన కాకుండా ఏకంగా పనులను ప్రారంభించటమే ఉత్తమమని భావిస్తున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా శంకుస్థాపనలు జరిగినవేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ షెడ్యూల్ ఖరారు కాగానే, డేట్ ప్రకటిస్తామని తాజాగా వెల్లడించారు.బందరు పోర్ట్ నిర్మాణ పనులపై అనేక దశాబ్దాలుగా సందిగ్దత కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రెండు సార్లు బందరు పోర్ట్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు శంకుస్థాపన చేశారు. అయితే ఆనాటి పునాది రాళ్ళు కూడా కనుమరుగు అయిపోతున్నాయి. పోర్ట్ నిర్మాణం జరిగితే దశాబ్దాలుగా కలలు కంటున్న స్థానికుల కల తీరుతుందని అంటున్నారు. కేంద్రం సహకారంతో అన్ని రకాల అనుమతులు తీసుకువచ్చి, నిర్మాణ పనులకు శంకుస్థాపన కాకుండా, పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పార్లమెంట్ సభ్యులు బాలశౌరి చెబుతున్నారు.బందరు పోర్టు నిర్మాణానికి 5,253.88 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. ఇందులో 75 శాతం బ్యాంకు రుణం, 25 శాతం ప్రభుత్వం సొంతంగా ఖర్చు చేయాలని గతంలోనే అంచనాకు వచ్చారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 75 శాతం రుణం ఇచ్చేందుకు కూడా ఆమోదం



లభించింది. దీంతో క్యాబినేట్ సమావేశంలో కూడా రుణం తీసుకునే అంశంపై చర్చించారు. రుణం పొందేందుకు క్యాబినేట్ గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. సముద్ర కెరటాలను అడ్డుకోవడానికి 2 కిలోమీటర్ల 325 మీటర్ల దక్షిణం, ఉత్తరం బ్రేక్స్ వాటర్ గోడల నిర్మాణాలకు రూ.446 కోట్లు అవసరం అవుతాయని ఇప్పటికే అంచనాలు కూడా రూపొందించారు. ఉత్తరం వైపున 250 మీటర్ల కొండరాళ్లతో కాంక్రీట్ గోడ నిర్మాణానికి రూ. 10. 94 కోట్లు, అలాగే దక్షిణం వైపున సడన్ బ్రేక్ వాటర్ రూ. 435 కోట్ల రూపాయలు వ్యయం అవుతుంది. 4. 6 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వాల్సివస్తుందని, ఇందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. డ్రెడ్జింగ్ కోసం మరో రూ.1242.88 కోట్లు, సముద్రం నుంచి ఓడలు రావడానికి అప్రోచ్ ఛానెల్ నిర్మాణానికి రూ. 706.26 కోట్లు, బ్రేక్ వాటర్ మధ్యలో ఓడలు తిరగడానికి టర్నింగ్ సర్కిల్, బెర్త్ పాకెట్స్ కోసం రూ.452.07 కోట్లు ఖర్చు అవుతుందని డీపీఆర్ రెడీ చేశారు.బందరు పోర్టులో మొదటి విడతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుందని.. మూడు బెర్తుల కోసం రూ.548 కోట్లు, బల్క్ కార్గో కోసం ఒక బెర్త్ .. దీనికి రూ.158 కోట్లు వ్యయం అవుతుందని ఇప్పటికే ఎమ్మెల్యే పేర్ని నాని తెలిపారు. ఈ పోర్టు నిర్మాణం పూర్తయితే 80 వేల టన్నుల బరువుతో వచ్చే షిప్పులు సైతం సురక్షితంగా రాగలుగుతాయన్నారు. లక్ష నుంచి లక్షన్నర బరువుతో ఉండే షిప్పులు వచ్చే బెర్తులను సెకెండ్ ఫేజ్‌లో నిర్మిస్తామన్నారు. బందరు పోర్టు నిర్మాణానికి 1730 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. మొదటి దశలో ఒక్క ఎకరం ప్రైవేట్ భూమి కూడా తీసుకోవడం లేదన్నారు. రైల్, రోడ్డు నిర్మాణానికి 235 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. దీనిలో భాగంగా మూడు రోడ్ ఓవర్ బ్రిడ్జ (ఆర్వోబీ)లను నిర్మించాల్సి ఉంటుందని పేర్ని నాని చెప్పారు.

# పాలిథిన్ ఇచ్చి బంగారం తీసుకోండి

**శ్రీనగర్ :**

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం కలుషితమవుతోంది. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో సమస్యలు ఎదురవుతున్నాయి. చెరువులు, నదులు, సముద్రాల్లోనూ ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. కొన్ని చోట్ల అయితే...ప్లాస్టిక్ బాటిళ్లను రోడ్లపైనే విసిరేస్తున్నారు. స్థానిక యంత్రాంగాలు ఎంత కట్టడి చేసినా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు కొందరు. ఈ సమస్యకు పరిష్కారంగా కొత్త ఐడియాతో ముందుకొచ్చాడు జమ్ముకశ్మీర్‌లోని సదివర గ్రామ సర్పంచ్ ఫారూక్ అహ్మద్. పాలిథిన్ ఇవ్వండి గోల్డ్ కాయిన్ పట్టుకెళ్లండి అంటూ బంపర్ ఆఫర్ ఇచ్చాడు. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలనును పడేయకుండా నేరుగా వచ్చి తనకే వాటిని ఇవ్వాలని చెప్పాడు. వాటికి బదులుగా బంగారు నాణేలు ఇస్తానని హామీ ఇచ్చాడు. “స్వచ్ఛతపై మనం శ్రద్ధ పెట్టకపోతే మరో పదేళ్లలో ఎక్కడా శుభ్రమైన నీరు కూడా దొరకదు” అంటున్నాడు ఫారూక్ అహ్మద్. ప్రభుత్వం తరపున స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తే...ప్రజలూ మారతారని చాలా ధీమాగా చెబుతున్నాడు. ఇప్పటికే దీనిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. ఎవరి ఇంట్లో వాళ్లే గార్బేజ్ పిట్‌లు తయారు చేసుకుని అందులోనే ప్లాస్టిక్ వ్యర్థాలు వేయాలని సూచించాడు. అయితే...ఈ ఐడియా పెద్దగా వర్కౌట్ అవలేదు. అలా గార్బేజ్ పిట్‌లలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా నేల సారం పోతోంది. అందుకే కొత్తగా ఆలోచించి గోల్డ్ కాయిన్ ఐడియాతో ముందుకొచ్చాడు. 20 క్వింటాళ్ల పాలిథిన్ పట్టుకొచ్చిన వాళ్లకు ఓ గోల్డ్ కాయిన్ ఇస్తున్నాడు ఫారూక్ అహ్మద్. 20 క్వింటాళ్ల కన్నా తక్కువ తీసుకొచ్చినా వెండి నాణెం ఇచ్చి పంపుతున్నాడు. ఇలా ఏదో ఓ తాయిలాలు ఇచ్చి గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటికే స్థానిక యువత ఓ కమిటీ ఏర్పాటు చేసింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కొత్త ఆలోచనలతో ముందుకొస్తోంది. “ఏడాది కాలంలోనే మా గ్రామంలో చాలా మార్పులు వచ్చాయి. గతంలో రోడ్లపైన ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించేవి. ఇప్పుడలా లేదు” అనంత్‌నాగ్ గ్రామంలోనూ ఇదే ఐడియాను ఫాలో అవుతున్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇదే ఆలోచనను అనుసరిస్తామని సర్పంచ్‌లు చెబుతున్నారు. ఒక వ్యక్తి జీవిత కాలంలో దాదాపు 44 పౌండ్ల ప్లాస్టిక్ తినేస్తున్నాడని థామస్ రూటర్స్ ఫౌండేషన్ అధ్యయనంలో వెల్లడించింది. ఇప్పుడు ప్రజలు క్రమేనా పర్యావరణం గురించి నెమ్మదిగా ఆలోచిస్తున్నారు. వనరులపై ఇప్పుడిప్పుడే అవగాహన పెంచుకుంటున్నారు. అయితే, ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం పరిమితికి మించి ఉంది. నిజానికి మన కిచెన్స్ ప్లాస్టిక్ బాటిల్స్, జార్స్, కంటైనర్స్, గిన్నెల నుంచి గార్బేజ్ బ్యాగుల వరకు ఎన్నో వస్తువుల రూపంలో ప్లాస్టిక్ నిండి ఉంది. ఒక సర్వే ప్రకారం ప్రతి రోజు ఇండియాలో 6వేల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతోందట. టీతో ఉన్న ప్లాస్టిక్ బాటిల్ నేరుగా ఎండ తగిలి వేడెక్కినపుడు అందులో దయాక్సిన్ అనే టాక్సిన్ ఉత్పత్తి అవుతుంది. ఈ నీళ్లు తాగుతూ పోతే కొంత కాలానికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

# ఉద్ధవ్ థాక్రే కు ఊహించని షాక్

**న్యూఢిల్లీ :**

శివసేన పార్టీ ఇక నుంచి బాల్ థాక్రే కుటుంబ సభ్యులది కాదు. ఆయన పార్టీ నుంచి చీలిపోయిన ఏక్ నాథ్ షిండేదేనని ఎన్నికల సంఘం తేల్చింది. ఎన్నికల సంఘం నిర్ణయంతో ఉద్ధవ్ థాక్రేకు ఊహించని షాక్ తగిలింది. ఆయనకు పార్టీ కూడా దక్కకుండా పోయింది. పార్టీ చీలిక వర్గమైన ప్రస్తుత మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే వర్గానికే శివసేన పార్టీ పేరు, ఆ పార్టీకి చెందిన బాణం గుర్తు దక్కుతుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఉద్ధవ్ థాక్రే కేబినెట్‌లో మంత్రిగా ఉన్న షిండే తిరుగుబాటు చేయడంతో అప్పటివరకు అధికారంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. శివసేనకు ఉన్న యాభై ఆయనకు 40 మంది ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. బీజేపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. సీఎంగా షిండే బాధ్యతలను చేపట్టారు. అనూహ్యంగా డిప్యూటీ సీఎం పదవీని దేవేంద్ర ఫడ్నవీస్‌కు అప్పగించారు. మొత్తం 19 మంది ఎంపీల్లో 12 మంది షిండే వైపున్నారు. ఆ తర్వాత శివసేన ఎవరిదన్న వివాదం ఏర్పడటంతో శివసేన పార్టీ పేరు, గుర్తు రెండూ ఈసీ స్తంభింప చేసింది. శివసేన పార్టీ చీలిక వర్గాల(ఏక్ నాథ్ షిండే, ఉద్ధవ్ థాక్రే)కు కేంద్ర ఎన్నికల సంఘం కొత్త పార్టీ పేర్లు కేటాయిం చింది. ఉద్ధవ్ థాక్రే వర్గానికి ‘కాగడా’ గుర్తును కేటాయించింది. ‘శివసేన- ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే’ పేరును థాక్రే వర్గానికి కేటాయించింది. ‘బాలాసాహెబంచి శివసేన’ అన్న పేరును మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గానికి కేటాయించింది ఈసీ. ఈ నిర్ణయంపైనా గతంలో శివసేన న్యాయపోరాటం చేసింది. శివసేన పేరు, గుర్తును స్తంభింపజేయడాన్ని సవాల్? చేస్తూ ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. పార్టీ గుర్తు, పేరును నిలిపివేస్తూ ఈసీ అక్టోబర్ 8న జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేయాలంటూ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. పార్టీల వాదనలు వినకుండానే చట్టవిరుద్ధంగా ఈసీ ఈ నిర్ణయం తీసుకుందని ఉద్ధవ్ థాక్రే వర్గం వాదించింది. ఈ పిటిషన్?లో ఎన్నికల సంఘం, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ ?నాథ్ షిండేలను ప్రతివాదులుగా చేర్చింది. అయితే తమ వర్గాన్నే అసలైన శివసేనగా గుర్తించాలంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చేసిన వినతిని పరిశీలించేందుకు ఎన్నికల సంఘానికి ధర్మాసనం అనుమతినిచ్చింది. ఠాక్రే, షిండే వర్గాల్లో అసలైన శివసేన ఎవరిదనేది ఎన్నికల సంఘమే నిర్ణయిస్తుందని కోర్టు స్పష్టం చేసింది.ఆ తర్వాత జరిగిన మహారాష్ట్రలోని అంధేరి తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన విజయం సాధించింది. శివసేన అభ్యర్థి రుతుజ లాట్కే 77 శాతానికి పైగా ఓట్లు రాబట్టి ఘన విజయం సాధించారు. అయితే అప్పట్లో పార్టీ పేరు, గుర్తు రెండు శివసేనవి కావు. కాగడా గుర్తు మీద పోటీ చేసి గెలిచారు. ఇప్పుడు పూర్తిగా పార్టీ పేరు, గుర్తు ఉద్దవ్ థాక్రే వర్గానికి వెళ్లాయి.

# లిక్కర్ స్కాంలో కవిత భర్తకు నోటీసులు..?

**హైదరాబాద్ :**

ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత చుట్టూ ఉచ్చు బిగుస్తోందా అంటే.. ఈడీ దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ ఆ అనుమానాలే బలపడుతున్నాయి. ఈ కుంభకోణంలో సౌత్ గ్రూపు పోషించిన పాత్ర కీలకమని ఈడీ స్పెషల్ కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పలు సందర్భాల్లో వ్యాఖ్యానించింది. వైఎస్సార్సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో సహా ఎమ్మెల్సీ కవిత, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి ఈ గ్రూపును నడిపించినట్లు ఆరోపించింది. ఇందులో ఇప్పటికే మాగుంట కుమారుడు రాఘవను, శరత్‌చంద్రారెడ్డి అరెస్టు అయ్యారు. తదుపరి దర్యాప్తులో భాగంగా ఎవరి వంతు అవుతుందనే చర్చలు మొదలయ్యాయి. ఈ కేసులో ఈడీ కవిత భర్త అనిల్‌కు కూడా నోటీసు జారీచేసి ప్రశ్నించాలని భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మద్యం పాలసీ రూపకల్పన టైంలో అంటే గత ఏడాది మేలో హైదరాబాద్ లో కవిత నివాసంలోనే చర్చలు జరిగాయని ఈడీ ఇప్పటికే నిర్ధారణకు వచ్చింది. ఆ సమావేశంలో ఎమ్మెల్సీ కవితతో పాటు ఆమె భర్త అనిల్, పిళ్ళై, బోయిన్‌పల్లి అభిషేక్, శరత్‌చంద్రారెడ్డి పాల్గొన్నారని ఈడీ అంటోంది. ఆ రోజు చర్చల్లో ఏయే అంశాలు ప్రస్తావనకు వచ్చాయి, ఈ స్కామ్‌లో ఏ మేరకు ఆయనకు భాగస్వామ్యం ఉంది అన్న వివరాలను రాబట్టేందుకు కవిత భర్తను ప్రశ్నించాలని ఈడీ భావిస్తున్నట్లు చెబుతున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## ఘనంగా కోటప్ప కొండ శివరాత్రి వేడుకలు

**పల్నాడు**

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ లో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం అయ్యాయి.శనివారం ఈ రోజు తెల్లవారు జామున 2.00 గంటలకు ఆనవాయితీగా బిందె తీర్థనీ తీసుకువచ్చి తొలి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం త్రికోటేశ్వరునికి అభిషేకాలు నిర్వహించి మహాశివరాత్రి ని ప్రారంభించారు.వెంటనే తికోటేశ్వరుని దర్శనాలకు భక్తులను అనుమతించారు. అప్పటి వరకు ఆలయ అవరణ లో తికొటేశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు క్యూ లైన్ లో పరుగులు తీశారు. ఓం నమః శివాయ నమః నమః శివాయ, చేదుకో కోటయ్య అనే భక్తుల నినాదాలతో కోటప్పకొండ ప్రతిధ్వనించింది

## పాతపాటి సర్రాజు గుండెపోటుతో కన్నుమూత

**భీమవరం**



ఏపీ క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, ఉండి మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు (72) శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ప్రస్తుతం క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం రాత్రి భీమవరంలో ఓ వివాహ వేడుకకు హాజరైన ఆయన 10 గంటల వరకు పార్టీ నాయకులతో కలిసి గడిపి ఇంటికి వెళ్లారు. తరువాత గుండెపోటుకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆయనను భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు.

## అసత్య కథనాలతో రైతుల ఆవేదన

**విజయవాడ రూరల్**

అసత్య కథనాలు ప్రచారం చేస్తున్నారంటూ పైడూరుపాడు రైతులు ఓ పత్రిక పై మండిపడ్డారు. రైతులకు మంచి చేయాలి కానీ,ఇబ్బందులకు గురిచేయరాదని అన్నారు. గత సంవత్సరం నుండి ధాన్యాన్ని బీఎస్ ఆగ్రో రైస్ మిల్లర్లకు అమ్ముతున్నాం. వాతావరణం ప్రతికూలంగా ఉండడంతో బీఎస్ ఆగ్రోస్ మిల్లుకు ధాన్యాన్ని అమ్మడం జరిగిందని,బిల్లులు చెల్లించడంలో జాప్యం జరిగుతుండడంతో తమకు న్యాయం జరిగేలా చూడమని రాజకీయనాయకుల దగ్గరికి వెళ్లామని అన్నారు. రైస్ మిల్లుకు తాము స్వచ్ఛందంగా ధాన్యాన్ని అమ్మితే రాజకీయనాయకుల ప్రమేయం అంటూ అసత్య ప్రచారాలు చేయడం తగదని రైతులు ఖండించారు.

## అదుపుతప్పి కిందపడిన విద్యుత్ ప్రభ

**పల్నాడు**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట కోటప్పకొండ తిరునాళ్ల వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన విద్యుత్తు ప్రభ కొండకు తరలిస్తుండగా అదుపుతప్పి పక్కకు ఒరిగి కింద పడిపోయింది. కోటప్పకొండ మార్గంలో మండలంలోని పోతవరం దాటిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే ఇద్దరికీ స్వల్ప గాయాలు మినహా ఎటువంటి ప్రమాదము చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోగా పోలీసులు వెంటనే అప్రమత్తమై ఎక్కడికక్కడ క్రమబద్ధీకరించి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనకుండా మార్గం సుగమం చేశారు.

## శ్రీశైలంలో మహా వేడుక

**శ్రీశైలం**

మహా శివరాత్రి వేడుకలకు శ్రీశైల పుణ్యక్షేత్రం ముస్తాబైంది. ఓం నమశ్శివాయ అనే మంత్రంతో నల్లమల గిరులు ప్రతిధ్వనిస్తున్నాయి. కొండలు...కోనలు దాటి అల ౹పెరుగకుండా సాగుతున్న పాదయాత్రికులు... సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో శ్రీగిరి నిండిపోయింది. ఎటు చూసినా శివనామ స్మరణమే. మల్లికార్జుని వైభవాన్ని కనులారా తిలకించేందుకు తరలివచ్చిన భక్తజనంతో ఇప్పటికే శ్రీశైలం వీధులు కిక్కిరిసిపో యాయి. శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ముక్కంటిని దర్శించుకోవడానికి లక్షల్లో భక్తులు శ్రీశైలానికి చేరుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ఏలూరు**

ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ల వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ఏలూరు జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు భీమవరం నుంచి చింతలపూడి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది.

# ఆచితూచి కన్నా అడుగులు

**విజయవాడ :**

మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ బీజేపీ గుడ్ బై చెప్పేశారు. రాజకీయ భవిష్యత్తుపై రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. కన్నా దారి ఎటువైపనే చర్చ ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా సాగుతోంది. కన్నా జనసేన వైపు వెళ్తారని ప్రచారం జరిగినా, అలా జరగకపోవచ్చని ఆయన అనుచరులు చెబుతున్నారు .దాదాపు నాలుగు దశాబ్దాలుగా కన్నా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఐదుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేశారు. వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్‌లలో ఓ వెలుగు వెలిగారు. రాష్ట్ర విభజన సమయంలో రాజకీయ సందిగ్ధత నెలకొన్న సమయంలో ఓ దశలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా కూడా కన్నా పేరు తెరపైకి వచ్చింది. కిరణ్ కుమార్ రెడ్డి స్థానంలో కన్నా లక్ష్మీనారాయణకు సిఎంగా ఛాన్స్ ఇస్తారని ప్రచారం జరిగింది.రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉండదనుకున్న నాయకులు అంతా చెల్లాచెదురయ్యారు. కన్నా కూడా కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి బీజేపీలో చేరిపోయారు. దాదాపు 9ఏళ్లుగా బీజేపీలో ఉంటున్నారు. 2014, 2019లో



ఆయనకు ఎలాంటి పదవులు దక్కలేదు. 2019లో ఎంపీగా పోటీ చేసినా ఓడిపోయారు. అయితే నాటి ఎన్నికల్లో బీజేపీ ఒక్క స్థానంలో కూడా గెలవకపోవడానికి కన్నాను పార్టీ బాధ్యుడ్ని చేసింది. 2018లో అప్పగించిన అధ్యక్ష బాధ్యతల నుంచి రెండేళ్లలోనే తప్పించింది. ఇది కన్నాను మొదట మనస్తాపానికి గురి చేసింది.ఎన్నికలకు పది నెలల ముందు మాత్రమే తనకు బాధ్యతలు అప్పగించినా శక్తివంచన లేకుండా శ్రమించానని, ఓటమికి మాత్రం తనను బాధ్యుడ్ని చేశారని కన్నా ఆరోపించారు. మరోవైపు ఏపీలో బీజేపీని ఎదగకుండా చేయడంలో సొంత పార్టీ నేతలే కారణమని ఎప్పటి నుంచో కన్నా ఆరోపిస్తున్నారు.2019 ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బీజేపీకి దగ్గరయ్యారు. ఆ పార్టీతో రాజకీయ పొత్తు కుదుర్చుకుంటున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి మార్పు జరగడంతో రెండు పార్టీలు కలిసి ఒక్కసారి కూడా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు. బీజేపీ-జనసేన బంధం బలపడకపోవడానికి కూడా సోము వీర్రాజే కారణమని కన్నా ఆరోపిస్తున్నారు.జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కన్నా లక్ష్మీనారాయణ చర్చలు జరపడంతో ఆ పార్టీలో చేరుతారని విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతో కన్నా టచ్‌లో ఉన్నారని చెబుతున్నారు. జనసేన కంటే టీడీపీతో కలిసి సాగడమే నయమని కన్నా భావిస్తున్నారని సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం గుంటూరు వెస్ట్ నుంచి టీడీపీ తరపున గెలిచిన మద్దాలి గిరి వైసీపీ వైపు వెళ్లిపోయారు. దీంతో ఆ స్థానం నుంచి కన్నా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు జనసేనకు సంస్థాగతంగా బలం లేకపోవడంతో, టీడీపీకి బలమైన క్యాడర్ ఉండటంతో టీడీపీ వైపు కన్నా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోను గెలిచి తీరాలనే నిర్ణయంతోనే టీడీపీ జెండా కప్పుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# 59 గంటల పాటు బీబీసీలో తనిఖీలు

**ముంబై :**

బీబీసీ కార్యాలయాల్లో మూడు రోజులపాటు నిర్వహించిన ఐటీ 'సర్వే'కి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. కొన్ని పన్ను చెల్లింపుల్లో అక్రమాలు జరిగినట్లు తమ సర్వేలో తేలినట్లు ప్రాథమికంగా తెలిపింది. పలు గ్రూప్ సంస్థల ద్వారా ఆర్జించిన ఆదాయం, లాభాలు భారతదేశంలోని కార్యకలాపాల అనుగుణంగా లేవని కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) స్పష్టం చేసింది. అయితే ఢిల్లీ, ముంబైలోని బీబీసీ ఆఫీసులపై ఐటీ సర్వే దాదాపు 59 గంటల తర్వాత ముగిసింది.బీబీసీ సంస్థకు ఆదాయం, గ్రూప్ లోని పలు సంస్థల ద్వారా ఆర్జించిన లాభాలు భారతదేశంలో కార్యకలాపాల తీరుకు అనుగుణంగా లేవు అని.. బదిలీ ధర డాక్యుమెంటేషన్‌కు సంబంధించి అనేక వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తిచినట్లు సీబీడీటీ ఓ ప్రకటన లో తెలిపింది. "బదిలీ అయిన నగదు, డాక్యుమెంటేషన్ పరిశీలించగా.. ఐటీ సర్వేలో వ్యత్యాసం ఉన్నట్లు తేలింది. ఉద్యోగుల నుంచి తీసుకున్న వాంగ్మూలాలు, డిజిటల్ సాక్ష్యాలు, పత్రాలు లాంటి ముఖ్యమైన సాక్ష్యాలను ఐటీ బృందాలు సేకరించినట్లు సీబీడీటీ తెలిపింది. ఆదాయపు పన్ను చట్టం, 1961 (చట్టం)లోని సెక్షన్ 133ం కింద సర్వే కింద బీబీసీకి చెందిన ఢిల్లీ, ముంబై కార్యాలయాలలో ఐటీ సర్వే నిర్వహించినట్లు ప్రకటనలో ప్రకటన పేర్కొంది. ఈ విషయాన్ని జాతీయ మీడియా ఏఎన్ఐ రిపోర్ట్ చేసింది.ఢిల్లీ, ముంబయిల్లోని బీబీసీ కార్యాలయాల్లో జరుగుతున్న సోదాలపై యూకే ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ స్పందించారు. బీబీసీలో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే...భారత్‌లోని సంస్థలకు సోదాలు నిర్వహించే హక్కు ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ విషయంలో యూకే ప్రభుత్వం జోక్యం చేసుకోదని వెల్లడించారు. ఇదే ఇంటర్వ్యూలో బీబీసీ డాక్యుమెంటరీ గురించి కూడా ప్రస్తావించారు. ఈ డాక్యుమెంటరీని వెలుగులోకి తెచ్చినందుకే ఐటీ సోదాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై స్పందించారు. ఆ అంశానికి, ఇప్పటి సోదాలకు ఎలాంటి సంబంధం లేదని కొట్టిపారేశారు. ఒక వేళ మీ వ్యక్తిగత ఆదాయం గురించి అడిగితే సమాధానం చెప్పవద్దని, జాబ్ శాలరీకి సంబంధించిన ప్రశ్నలు అడిగితే మాత్రం వివరాలు సమర్పించాలని బీబీసీ యాజమాన్యం ఐటీ సర్వే సమయంలో ఉద్యోగులకు సూచించింది."నాకు తెలిసి వీటికి ఎలాంటి సంబంధమూ లేదు. నిజంగానే ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే భారత్‌లోని సంస్థలకు విచారించే హక్కు తప్పకుండా ఉంటుంది. అన్ని డాక్యుమెంట్లు సరిగా ఉన్నాయా లేదా అని సర్వే చేస్తున్నారు. ఒకవేళ ఇవి సరిగా లేకపోతే కచ్చితంగా చర్యలు తీసుకుంటారు. బీబీసీ డాక్యుమెంటరీకి, సోదాలకు సంబంధం ఉందనడానికి ప్రస్తుతం ఆధారాలు ఏమీ లేవు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని భావిస్తున్నానన్నారు'

# తుది మెరుగులు దిద్దుకుంటున్న సచివాలయం

**హైదరాబాద్ :**

తెలంగాణ సచివాలయం తుది మెరుగులు దిద్దుకుంటోంది, తెలంగాణా రాష్ట్ర కొత్త సచివాలయం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 17న తెలంగాణ సచివాలయాన్ని ప్రారంబించాలని ప్రభుత్వ భావించింది. దీని కోసం భారీ ఏర్పాట్లను తెలంగాణ ప్రభుత్వం చేస్తోంది. కానీ ఇంతలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఈ ప్రారంభోత్సవం వాయిదా వేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించింది. సిఎం కేసిఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17న నూతన సచివాలయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేసింది. ఆ సమయానికి దాదాపు అన్ని పనులు పూర్తి చేసేలా అధికారులు పనులను పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నో ప్రత్యేకతలు, మరెన్నో ఆకర్షణలతో నూతన సచివాలయం నిర్మాణం జరుగుతోంది. జూన్ 27వ తేది 2019న నూతన సచివాలయానికి సీఎం కేసీఆర్ భూమి పూజ చేశారు. నాలుగేళ్ల వ్యవధిలోపే ప్రస్తుతం నిర్మాణం పనులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ఈ సచివాలయం రూ. 610 కోట్ల రూపాయల వ్యవయంతో రూప ౹దిద్దుకుంటోంది. వాస్తవానికి ఈ ఏడాది జనవరి 18న ఈ నూతన సచివాలయాన్ని ప్రారంభించాలని భావించినప్పటికీ పనులు పెండింగ్ లో ఉండటంతో సచివాలయ ప్రరంభాన్ని ఫిబ్రవరి 17కు వాయిదా వేశారు. కొత్త సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ఇప్పటికే ప్రభుత్వం ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం మరి కొద్ది రోజుల్లోనే తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలను ప్రతిబింభించేలా వైభవంగా ప్రారంభం కానుంది. తెలంగాణ కొత్త సచివాలయ ప్రారంభ వేడుకలు అన్ని నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని నిర్ణయిం చారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రతి నియోజక వర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం కళ్లకు కట్టేలా సచివాలయాన్ని నిర్మించి.. అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. సచివాలయ ప్రారంభ అనంతరం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి 10 వేల మంది హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. జన సమీకరణ కోసం ఈ నెల 13 న గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రతి నియోజకవర్గానికి ఇంచార్జిలుగా నియమిస్తామని..ఇంచార్జిలు 13 నుంచి 17 వరకు వారికి కేటాయించిన నియోజకవర్గాల్లోనే ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. సచివాలయ ప్రారంభోత్సవం, పరేడ్ గ్రౌండ్ సభను అందరు కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.150-200 ఏండ్ల వరకు చెక్కుచెదరకుండా ఉండేలా సెక్రటేరియట్ ను నిర్మించారు. 20 ఎకరాల సువిశాలమైన స్థలంలో రూ.617 కోట్లతో గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్ పద్ధతిలో సచివాలయ నిర్మాణపనులు చేపట్టారు. భవనంలోకి సహజమైన గాలి, వెలుతురు వచ్చేలా డిజైన్ చేశారు. ఆరు అంతస్తుల్లో పాలనా విభాగాలు ఉండనున్నాయి. ఆరో అంతస్తులో సీఎం కార్యాలయంతోపాటు మంత్రివర్గ సమావేశ మందిరం, మరో పెద్ద హాల్ ఉంటాయి. ఇక బిల్డింగ్‌లోని రెండో అంతస్తు నుంచి మంత్రుల ఆఫీసులు ఉంటాయి. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లో సాధారణ పరిపాలనా శాఖ, ఆర్థిక శాఖ కార్యాలయాలు ఉంటాయి. విశాలమైన స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా పార్కింగ్ ఉంటుంది.

## రాజన్న పాలన ను మళ్లీ తెస్తా

**మహబూబాబాద్**

240 వ రోజు మహబూబాబాద్ నియోజక వర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి ప్రజా ప్రస్థానం పాదయాత్ర కొనసాగింది. ఆలేరు,వావిలాల,తండాల్లో గ్రామస్తులు షర్మిల కు ఘన స్వాగతం పలికారు. షర్మిల మాట్లాడుతూ కేసీఅర్ పాలన పోవాలి. కేసీఅర్ ది మోస పూరిత పాలనని ఆరోపించారు. ఏ పథకాన్ని కూడా కేసీఅర్ అమలు చేయలేదు. ఇళ్లులు కావాలన్న,రుణమాఫీ కావాలన్నా, వైఎస్సార్ సంక్షేమ పాలన రావాలి. నేను రాజన్న బిడ్డ. వైఎస్సార్ పాలన మళ్ళీ తీసుకు వస్తానని అన్నారు.

## భీమేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

**రామచంద్రపురం**

దక్షిణ కాశీ, పంచారామ క్షేత్రంగా పేరుగాంచిన దాక్షారామ శ్రీ మణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులతో పోటెత్తింది.

ఈ ఏడాది మహాశివరాత్రి నాడు శని త్రయోదశి మహాశివరాత్రి కలిసి రావడంతో అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్సు తాగునీరు మజ్జిగ పాలు అన్నప్రసాదాలను ఏర్పాటుతోపాటు చలువ పందిర్లు కూడా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. సప్త గోదావరిలో భక్తులు స్నానం ఆచరించి, స్వామివారిని దర్శించుకుని. తరించారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్టు మెట్రో రూటు పరిశీలన

**హైదరాబాద్**

శంషాబాద్ ఎయిర్ పోర్టు మెట్రో రూట్ మ్యాప్ ను మెట్రో ఇంజినీరింగ్ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఎయిర్ పోర్ట్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులు హజరయ్యారు.

ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ పరంగా రాయదుర్గం స్టేషన్ నుండి నానక్రామ్గూడ జంక్షన్ వరకు అతి క్లిష్టమైన భాగం. ఇక్కడి సాంకేతిక సవాళ్లను...ఉత్తమమైన ఇంజనీరింగ్ పరిష్కారాలను సూచించేందుకు తనిఖీలు చేశామని అన్నారు.

21 మీటర్ల ఎత్తులో మైండ్స్పేస్ జంక్షన్ను దాటడం ఒక పెద్ద సవాలు గా నిలిచాయి. మైండ్ స్పేస్ జంక్షన్ లో కింద అండర్పాస్, మధ్యలో రోటరీ, పైన ఫ్లైఓవర్ ఒకదాని మీద ఒకటి ఉన్నాయి. ఈ అడ్డంకిని దాటేందుకు ప్రత్యేక స్పాన్ని అక్కడికక్కడే నిర్మాణం విధానంలో పరిశీలించాలి. ఎయిర్పోర్ట్ మెట్రో పిల్లర్లను ఫ్లైఓవర్ పిల్లర్లకు దూరంగా ఏర్పాటు చేయనున్నారు.

## విద్యార్దునిలను చితకబాదిన ప్రిన్సిపల్

**ఖమ్మం**

మధిరలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో దారుణం జరిగింది. అక్కడి ప్రిన్సిపల్ 10 వ తరగతి విద్యార్థినులను కర్రతో చితకబాదారు. విద్యార్థినుల శరీరంపై కమిలిన గాయాలు కనిపించాయి. కారణం లేకుండా కొట్టారంటూ విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేసార.

గత కొంతకాలంగా హాస్టల్లో భోజనం సరిగా పెట్టటం లేదంటూ విద్యార్థినులు ఆరోపించారు. కూరలు సక్రమంగా వండకపోవటంతో అన్నంలో నీళ్లుపోసుకొని తింటున్నామని పదవ తరగతి విద్యార్థినులు అంటున్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హత్య కు కుట్ర

**నిజామాబాద్**

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హత్య కు కుట్ర పన్నిన ఉదంతం వెలుగు చూసింది. ఆ కుట్రను నిజామాబాద్ పోలీసులు భగ్నం చేసారు. నగరంలోని న్యూ హౌజింగ్ బోర్డు కాలనీలో పోలీసులు దాడులు నిర్వహించారు. సుగుణ అనే మహిళ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు లభ్యం అయ్యాయి. 95 జిలిటీన్ స్టిక్స్, 10 డిటోనేటర్లు స్వాధీనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి ని చంపేందుకు ప్రసాద్ గౌడ్ పేలుడు పదార్థాలు పంపినట్లు పోలీసుల విచారణలో మహిళ వెల్లడించింది. ఏ1 గా సుగుణ ఏ2 గా కల్లెడ సర్పంచ్ భర్త ప్రసాద్ గౌడ్ పై సెక్షన్ 307 కింద కేసు నమోదు చేసారు. గతంలో హైద్రాబాద్ లోని నివాసం లో జీవన్ రెడ్డి పై ప్రసాద్ గైడ్ హత్యా యత్నం చేసాడు. ప్రస్తుతం ప్రసాద్ జైలులో ఉన్నాడు.

## సీసోడియాకు మళ్లీ సమన్లు

**న్యూఢిల్లీ**

ఢిల్లీ డిప్యుటీ సీఎం మనీశ్ సిసోడియాకు సీబీఐ మరోసారి సమన్లు జారీ చేసింది. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా మరోసారి హాజరు కావాలని వెల్లడించింది. ఇదే విషయాన్ని సిసోడియా ధ్రువీకరించారు. ట్విటర్ ద్వారా వివరాలు వెల్లడించారు. "సీబీఐ నుంచి నాకు మరోసారి పిలుపు వచ్చింది. సీబీఐతో ఈడీలకు పూర్తి అధికారాలు ఇచ్చి నాపైకి వదులుతున్నారు. నా ఇంటిని సోదా చేశారు. బ్యాంక్ లాకర్‌నూ సెర్చ్ చేశారు. కానీ వాళ్లకు ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఢిల్లీలోని విద్యార్థులకు మంచి చదువు అందాలని ఎన్నో చర్యలు తీసుకున్నాను. అందుకే వాళ్లు నన్ను నియంత్రించాలని చూస్తున్నారు. నేను ఇప్పటి వరకూ విచారణకు సహకరించాను. ఇకపైన కూడా ఇదే విధంగా సహకరిస్తాను"-మనీశ్ సిసోడియా, ఢిల్లీ డిప్యుటీ సీఎం

ప్రజా తపన
prajathapana.com
News that matters

# రెంటికి చెడ్డ రేవడిలా ఆర్టీసీ ఉద్యోగులు

**తిరుపతి :**

కొండ నాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్నట్లుగా తయారైంది ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి. ప్రభుత్వ ఉద్యోగులమయ్యాం అని సంబరపడినంత సేపు పట్టలేదు వారికి తాము పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని తెలుసుకోవడానికి. తమది ప్రభుత్వ ఉద్యోగం కాదు వెట్టి చాకిరీ అని వారు ఇప్పుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామంటూ ప్రభుత్వం ప్రకటించగానే సంబరాలు చేసుకున్న ఆర్టీసీ ఉద్యోగులు ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయం వల్ల ఉన్న సదుపాయాలు కోల్పోయి కుడితిలో పడ్డ ఎలుకలా తమ పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వోద్యోగం వస్తే ఇక జీవితం సెటిల్ అయినట్లే అని భావిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీ ఉద్యోగులు కూడా అలాగే సంబరపడ్డారు. గత ఏడాది ఆర్టీసీని ఏపీ సర్కార్ ప్రభుత్వంలో విలీనం చేసింది. ఆర్టీసీ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించేసింది. ఇంకేముంది తమ జీవితాలు ధన్యమైపోయినట్లేనని ఆర్టీసీ ఉద్యోగులంతా సంబరాలు చేసుకున్నారు. సీఎం జగన్ కు క్షీరాభిషేకాలు చేశారు. పీఆర్సీ కోసం ఉద్యోగులు అప్పట్లో చేసిన ఆందోళన కు కూడా వారు దూరం జరిగారు. అయితే ఆ తరువాత కానీ వారికి తత్వం బోధపడలేదు.జగన్ సర్కార్ తమకు అర చేతిలో వైకుంఠం చూపి నిలువునా ముంచేసిందని. ఆర్టీసీ పేరుకే ప్రభుత్వ సంస్థ కానీ, ఆ సంస్థలో ఉద్యోగులకు మాత్రం గతమే మేలు అని ఫీలయ్యే పరిస్థితి వచ్చింది. అప్పట్లో పేరుకే కార్పోరేషన్ ఉద్యోగులం కానీ.. తమకు రావలసిన వేతనాలు, వేతన బకాయిలు, టీఏలు, డీఏలు సమయానికి వచ్చేవనీ, ఏటేటా ఇంక్రిమెంట్లూ సవ్యంగా దఖలు పడేవనీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వాపోతున్నారు. గతంలో ఆర్టీసీ కార్పోరేషన్ గా ఉన్నప్పుడు ఉద్యోగులకు క్రమం తప్పకుండా రాయతీలు, అలవెన్సులూ అందేవి. ఇప్పుడు ప్రభుత్వంలో విలీనం పేరు చెప్పి వాటిని నిలిపివేసింది జగన్ సర్కార్. అంతేనా ప్రభుత్వోద్యోగులు పీఆర్సీ కోసం చేసిన ఆందోళనలో పాల్గొనకుండా ప్రబుత్వానికి మద్దతుగా నిలిచినందుకు బోనస్ గా ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ కూడా ఇవ్వలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆందోళనకు దిగిడంతో ఇక తప్పదన్నట్లుగా జగన్ సర్కార్ గత ఏడాది జూన్ లో పీఆర్సీ అమలు చేస్తున్నట్లుగా ఉత్తర్వులు జారీ చేసింది.కానీ ఆ పెరిగిన వేతనాలు ఆర్టీసీ ఉద్యోగులకు రెండు నెలల తరువాత కానీ అందలేదు. అయితే గత ఆరు నెలలుగా ఆర్టీసీ ఉద్యోగులకు ఓటీ, ఇతర అలవెన్సులనూ సర్కార్ నిలిపివేసింది. పోనీ ఓటీలు చేయడం మానేద్దామా అంటే వస్తున్న జీతం చాలదు. అయినా ఓటీ చేసినా డబ్బులు రావడం లేదు కనుక మానేద్దామంటే ఉద్యోగం ఊడిపోతుందన్న భయం వారిని వెంటాడుతోంది. ఎందుకంటే ఆర్టీసీలో గత పదేళ్లుగా కొత్త నియామకాలు లేవు. దీంతో రిటైరైన వాళ్లు రిటైరైపోతున్నారు. ఆ పని భారం కూడా ఉన్న వారి మీదే పడుతోంది. దీంతో నిబంధనల ప్రకారం డ్యూటీ టైం 8 గంటలు అయినా 12 గంటల పాటు పని చేసి తీరాల్సిన అనివార్య పరిస్థితి ఉంది. ముఖ్యంగా గ్యారేజీలలో పని చేసే వారిపై ఈ భారం అధికంగా ఉంది. దీంతో ఏపీలో ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి పేరుకే ప్రభుత్వోద్యోగం చేస్తున్నది మాత్రం వెట్టి అన్నట్లుగా తయారైంది. ఇక ఆర్టీసీలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న వారి పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. వారికి ఇచ్చే వేతనాలే అంతంత మాత్రం. ఆ మాత్రం వేతనాలతోనే అధిక గంటలు పని చేయిస్తూ.. ఎక్కువ సమయం పని చేస్తే ఇవ్వాల్సిన ఓటీకి కూడా ఎగనామం పెడుతూ జగన్ సర్కార్ వారి శ్రమను నిలువునా దోచుకుంటోంది.

# పాలేరుసభతో షర్మిల పాదయాత్ర ముగింపు

**ఖమ్మం :**

వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగుతోంది. ఇప్పటికే 3700కి పైగా కిలోమీటర్లకుపైగా పూర్తి అయింది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో యాత్ర కొనసాగుతుండగా... త్వరలోనే పాదయాత్ర ముగియనుంది. యాత్ర ముగింపునకు పాలేరు వేదిక కానుంది. ఈ మేరకు వైఎస్ఆర్టీపీ కీలక ప్రకటన చేసింది.వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర పాలేరులో ముగియనుంది. నియోజకవర్గం పరిధిలోని కూసుమంచిలో మార్చి 5 న ముగింపు సభను నిర్వహించనున్నారు. 4111 కి.మీ మైలు రాయి వద్ద షర్మిల తన పాదయాత్రను ముగించనున్నారు. ఫిబ్రవరి 20న పాదయాత్ర పాలేరు నియోజకవర్గానికి చేరుతుంది. మహబూబాబాద్,డోర్నకల్ నియోజక వర్గాల్లో పాదయాత్ర ముగించుకొని పాలేరులో అడుగుపెట్టనున్నారు షర్మిల. 14 రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో యాత్ర కొనసాగనుంది.2021 అక్టోబర్ 20న సెంటిమెంట్‌గా చేవెళ్ల నుంచే షర్మిల పాదయాత్ర ప్రారంభించారు. తన తండ్రి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చేవెళ్ల నుంచి పాదయాత్ర మొదలుపెట్టారు. తెలంగాణలో కొత్తగా పార్టీ స్థాపించిన షర్మిల... తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. దొరల పాలన అంటూ కేసీఆర్ ను టార్గెట్ చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్టీపీని ఆదరించాలని ప్రజలను కోరుతూ వస్తున్నారు. షర్మిల పాదయాత్ర(నర్సంపేట)లో ఉద్రిక్తతలు తలెత్తడంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఆ తరువాత కొన్ని రోజులు ఆమె పాదయాత్ర ఆగిపోయింది. తరువాత కోర్టుకు వెళ్లి పాదయాత్రకు అనుమతి తెచ్చుకున్నారు. తిరిగి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే మరోసారి తన పాదయాత్ర మొదలుపెట్టి... ముందుకు కదులుతున్నారు.: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేస్తానని షర్మిల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన నేతలతో పలుమార్లు సమీక్షలు కూడా చేశారు. ఇక నుంచి పాలేరే తన ఊరు అని ప్రకటించారు.

# వెస్ట్రన్ యాక్సెంట్ లో హిమాన్షు

**హైదరాబాద్ :**



తాత కేసీఆర్, తండ్రి కేటీఆర్ పాలిటిక్స్ లో తమ నాయకత్వ లక్షణాలతో దూసుకెళ్తున్నారు. వీరి బాటలో కేటీఆర్ తనయుడు హిమాన్షు రావు ఇదివరకే పలు విషయాల్లో రాణించి ఆకట్టుకున్నారు. తాజాగా హిమాన్షు రావు సరికొత్త టాలెంట్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇంతకీ హిమాన్షు రావు ఏం చేశాడంటారా.. తన యూట్యూబ్ ఛానల్ లో ఫస్ట్ కవర్ సాంగ్ 'గోల్డెన్ అవర్'ను విడుదల చేశారు. ఇంగ్లీష్ సాంగ్ ను తనదైన గాత్రంలో అద్భుతంగా ఆలపించి శభాష్ అనిపించుకుంటున్నారు హిమాన్షు.అమెరికాకు చెందిన సింగర్, లిరిసిస్ట్ జాకబ్ లాసన్ పాడిన 'గోల్డెన్ అవర్' సాంగ్‌ను తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తనయుడు హిమాన్షు రావు అద్భుతంగా పాడారు. ఇంగ్లీష్ సాంగ్ ను వెస్ట్రన్ యాక్సెంట్ లో ఉచ్ఛరిస్తూ హిమాన్షు రావు ఆలపించారు. ఈ తన తొలి కవర్ సాంగ్ 'గోల్డెన్ అవర్'ను యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేశారు హిమాన్షు. తనలో దాగిఉన్న కొత్త టాలెంట్ ను వెలికి తీసినందుకు తన స్నేహితులు, అయాన్ పాట్ని, రుయాన్ లూథ్రాలకు స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు. ఈ ఫెంటాస్టిక్ వీడియోను ఎడిటింగ్ చేసిన దూలం సత్యనారాయణ, శ్రీకాంత్ పెండ్యాలతో పాటు వారి టీమ్ కు ధన్యవాదాలు తెలిపారు. తాను పాడిట పాట నచ్చితే లైక్, కామెంట్, షేర్ చేయాలని అడిగారు. పాట ఎలా అనిపించిందో నెటిజన్ల ఎక్స్ పీరియన్స్ ను సైతం పంచుకోవాలని కోరారు.హిమాన్షు రావు పాడిన గోల్డెన్ అవర్ కవర్ సాంగ్ విన్న కేటీఆర్ తనయుడి టాలెంట్ కు ఫిదా అయిపోయా. హిమాన్షు పాడిన గోల్డెన్ అవర్ సాంగ్ యూబ్యూట్ వీడియోను ట్వీట్ చేసిన కేటీఆర్.. తనయుడు హిమాన్షు టాలెంట్ పట్ల గర్వంగా ఉందన్నారు. మీ అందరూ కూడా ఈ పాటను ఇష్టపడతారని పేర్కొంటూ ట్వీట్ చేశారు. ఒక అబ్బాయి, అమ్మాయి మధ్య ఒక మధురమైన ప్రేమకథను వివరిస్తుంది ఈ సాంగ్. ఆ అబ్బాయి గోల్డెన్ అవర్ సమయంలో తన ప్రియురాలి అందాన్ని ప్రశంసించడమే గోల్డెన్ అవర్ సాంగ్.మంత్రి కేటీఆర్ తనయుడు హిమాన్షు పాటిన కవర్ సాంగ్ 'గోల్డెన్ అవర్'ను ఎమ్మెల్సీ కవిత విన్నారు. చాలా వినసొంపుగా ఉంది, చాలా గర్వంగా ఉంది అల్లుడు. నీ నుంచి ఇలాంటి మరిన్ని పాటల కోసం ఎదురుచూస్తున్నాను. గాడ్ బ్లెస్ యూ అని ట్విట్టర్ వేదికగా మేనల్లుడు హిమాన్షు రావును మెచ్చుకున్నారు.ప్రస్తుతం హిమాన్షు రావు ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్నారు. ఇటీవల తన నాయకత్వ ప్రతిభతో ఆకట్టుకున్నారు హిమాన్షు. సృజనాత్మక, సామాజిక ధృక్పథం థీమ్ తో నిర్వహించిన కాస్నివాల్‌కు ఇంఛార్జ్ గా హిమాన్షు రావు వ్యవహరించడం తెలిసిందే.

# ఒంటరిపోరుకు గులాబీ దళం

**హైదరాబాద్,:**

బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు అంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేసిన తర్వాత బీఆర్ఎస్ నేతలు వరుసగా తెర ముందుకు వచ్చారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పొత్తులు పెట్టుకునేది లేదని తేల్చి చెప్పారు. అయితే ఇది ఇతర పార్టీల్ని ఆశ్చర్యపరచలేదు కానీ కమ్యూనిస్టు పార్టీలను మాత్రం కాస్త ఆందోళనకు గురి చేస్తోంది. కేసీఆర్ నట్టేట ముంచుతారా అని వారు అనుమానిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికల్లోభేషరతుగా బీఆర్ఎస్‌కు కమ్యూనిస్టులు మద్దతు ఇచ్చారు. తర్వాత కూడా తమ బంధం కలిసి ఉంటుందని ప్రకటించుకున్నారు. ఆ పార్టీ ముఖ్య నేతలు ఎక్కడెక్కడ పోటీ చేయాలో కూడా లెక్కలేసుకున్నారు. కానీ ఇప్పుడు మాత్రం ఏదో అనుమానం వారిలో పట్టి పీడిస్తోంది. చాలా కాలంగా చట్ట సభలో సరియైన ప్రాతినిథ్యం లేకుండా చాలా బోరుగా ఫీలవుతోన్న కామ్రేడ్లు ఎన్నికలు తరుముకు వస్తోన్న తెలంగాణాలో అప్రమత్తం అయిపోయారు. పాలక పక్షమైన బి.ఆర్.ఎస్. తో పొత్తు పెట్టుకుని కాసిని సీట్లు సంపాదించి పూర్వ వైభవం పొందాలని కామ్రేడ్లు ఆశపడుతున్నారు. అయితే ఉమ్మడి ఏపీలో కమ్యూనిస్టు పార్టీలకున్న ప్రాభవం ఇపుడు అంతగా లేదు కాబట్టి వారిని శాసన మండలికి పంపిస్తే సరిపోతుందని బి.ఆర్.ఎస్. అధినేత భావిస్తున్నారట. తెలంగాణాలో ఎన్నికల వాతావరణం వేడెక్కి చాలా కాలమైంది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల మూడ్ లోకి వచ్చేసి అందుకు అనుగుణంగా రాజకీయాలు చేసేస్తున్నాయి కూడా. ఇటీవలి మునుగోడు ఉప ఎన్నికలో బి.ఆర్.ఎస్. కు మద్దతుగా నిలిచిన కమ్యూనిస్టులు వచ్చే ఎన్నికల్లో అదే బి.ఆర్.ఎస్. తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించాయి. కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్నది నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో. అలాగే కొందరు ముఖ్య నేతలు ఉన్న ఇతర జిల్లాల్లోనూ సీట్లు అడగొచ్చు. అసెంబ్లీ స్థానాల్లో కేసీఆర్ ఇతర పార్టీలకు సీట్లు కేటాయిస్తారా అన్నది చర్చనీయాంశంగానే మారింది. కనీసం రెండు పార్టీలకు కలిసి ఐదు స్థానాలైనా కల్పిస్తే.. సర్దుకుపోయే అవకాశం ఉంటుంది. కానీ ఆ స్థానాలు ఖమ్మం, నల్లగొండ జిల్లాలోనే ఉంటాయి. ఆ జిల్లాలో బీఆర్ఎస్ లో పోటీ అధికంగా ఉంది. సీట్లు కేటాయించకపోతే పొత్తుల వల్ల ప్రయోజనం ఉండదు. కమ్యూనిస్టు పార్టీలతో ఒక్క తెంలగాణలో మాత్రమే కాకుండా.. దేశవ్యాప్తంగా నడవాలని కేసీఆర్ అనుకుంటున్నారు. అందుకే వారికి పార్లమెంట్ లేదా ఎమ్మెల్సీ, రాజ్యసభ సీట్లు ఇస్తామని చెప్పి కవర్ చేసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉమ్మడి ఏపీలో కమ్యూనిస్టు పార్టీలు గరిష్టంగా 34 స్థానాల్లో గెలిచాయి. అపుడు ఎన్టీయార్ ప్రభంజనంలో టిడిపితో పొత్తు పెట్టుకున్న కమ్యూనిస్టు పార్టీలు 37 స్థానాల్లో పోటీ చేసి కేవలం మూడు చోట్లే ఓటమి చెందాయి. రాష్ట్ర శాసన సభలో ఉభయ కమ్యూనిస్టుల చివరి ఘన వైభవం అదే. ఆ తర్వాత 1999లో రెండు పార్టీలూ కలిసి ఆరు చోట్లే గెలిచాయి. 2004 ఎన్నికల్లో సిపిఐ 12 చోట్ల పోటీ చేసి ఆరు చోట్ల గెలిచింది. సీపీఎం 14 స్థానాల్లో పోటీ చేసి 9 స్థానాలు సొంతం చేసుకుంది. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టులు వై.ఎస్.ఆర్. ప్రభంజనంలోని కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారు. 2009 ఎన్నికల్లో టి.ఆర్.ఎస్, టిడిపి, కమ్యూనిస్టులు కలిసి మహాకూటమి కట్టారు.ఈ ఎన్నికల్లో సిపిఐ నాలుగు చోట్ల సిపిఎం ఒక్క చోట గెలిచాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం చెరో సీటుతో సరిపుచ్చుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో అయితే కమ్యూనిస్టులు అసలు బోణీ కొట్టలేకపోయారు. 2018లో తెలంగాణాకు జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఆ తర్వాత 2019లో ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కామ్రేడ్లు అడ్రస్ గల్లంతు చేసుకున్నారు. అందుకే వచ్చే తెలంగాణా ఎన్నికల్లో ఎలాగోలాగా ప్రాతినిధ్యం ఉండాలని ప్రయత్నిస్తున్నారు. అయితే కమ్యూనిస్టులతో పొత్తులకు ఎవరూ సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదు. బి.ఆర్.ఎస్. పొత్తుకు సై అన్నా సీట్ల విషయంలో కేసీయార్ కు వేరే ఆలోచనలు ఉండటంతో వారిలో టెన్షన్ ప్రారంభమయింది.

# ఏపీలో కేబినెట్ విస్తరణ ఊహాగానాలు

**విజయవాడ :**



ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన మంత్రి వర్గ టీమ్‌ను మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారని వైఎస్ఆర్‌సీపీలో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఎనిమిది స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎంపిక చేయడానికి కసరత్తు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి చేరిన జయమంగళ వెంకటరమణకు ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని ఖరారు చేశారు మరో ఏడు స్థానాలకు అభ్యర్థుల్ని సామాజిక వర్గాల సమతూకంతో నిర్ణయించే కసరత్తు చేస్తున్నారు. ఈ సారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే వారికి వెంటనే మంత్రి పదవులు కూడా ఇచ్చే అవకాశాలున్నట్లుగా తెలుస్తోంది. కనీసం నలుగురు మంత్రులకు ఉద్వాసన పలికి కొత్త వారిని తీసుకోవాలని జగన్ అనుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. సీఎం జగన్ మొదట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆయన కేబినెట్‌లో ఇద్దరు ఎమ్మెల్సీలు మంత్రులుగా ఉండేవారు. మోపిదేవి వెంకటరమణ, పిల్లిసుభాష్ చంద్రబోస్ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ వారిని మంత్రుల్ని చేసి తర్వాత ఎమ్మెల్సీలుగా చాన్సిచ్చారు. అయితే రాజధాని వివాదంతో తర్వాత మండలిని రద్దు చేయాలని నిర్ణయించుకున్న తర్వాత వారిని పదవుల నుంచి తప్పించి రాజ్యసభ సీట్లు కేటాయించారు. ఆ స్థానంలో ఎమ్మెల్యేలనే తీసుకున్నారు. అయితే ఇప్పుడు మండలిని రద్దు చేయకూడదని నిర్ణయించుకున్నారు. గతంలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు మండలిలో పూర్తి స్థాయిలో ఆధిపత్యం వైఎస్ఆర్సీపీకే ఉంది. అందుకే పార్టీ కోసం పని చేసిన వారికి మండలిలో సభ్యత్వం ఇచ్చి మంత్రి పదవులు ఇవ్వాలన్న ఆలోచనకు సీఎం జగన్ వచ్చారని చెబుతున్నారు.ఓ సందర్భంలో సీఎం జగన్ సతీమణి భారతిపై టీడీపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్న సమయంలో మంత్రులు స్పందించడం లేదంటూ.. కేబినెట్ సమావేశంలోనే సీఎం జగన్ కొంత మంది మంత్రులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముగ్గురు, నలుగురు మంత్రుల్ని తప్పిస్తానని అప్పట్లోనే చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. అయితే మంత్రులు తర్వాత ఎగ్రెసివ్ గా మారడంతో మళ్లీ అలాంటి వార్తలు రాలేదు. కానీ సీఎం జగన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ పై గట్టి ఆలోచనతోనే ఉన్నారని తాజాగా స్పష్టమవుతోంది. గతంలోనే ముగ్గురు మంత్రులను మంత్రి వర్గం నుండి తప్పించే అవకాశం ఉంది.మంత్రి పదవిని కోల్పోయే మంత్రుల్లో ఒక మహిళా మంత్రి కూడా ఉన్నారని చెప్పుకున్నారు. కొత్త మంత్రుల్లో కొంత మంది తీరు వివాదాస్పదంగా మారింది. దూకుడుగా స్పందించలేకపోవడంతో పాటు వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారు. ఐటీ, పరిశ్రమల మంత్రిగా గుడివాడ అమర్నాథ్ ప్రకటనలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా ఉంటున్నాయి. మరికొంత మంది మంత్రులపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. వారు చురుకుగా స్పందించడం లేదు కూడా . మంత్రి పదవుల నుంచి తప్పించినప్పటికీ ... కొడాలి నాని, పేర్ని నానిలే ఎక్కువగా పార్టీని డిఫెండ్ చేసుకుంటూ వస్తున్నారు. వారు కూడా ఇప్పుడు పదవులు ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాంటి సమీకరణాలను చూసుకుని కొత్తగా ఎమ్మెల్సీ స్థానాలను ఇచ్చే వారి నుంచి లేదా గతంలో హామీలు ఇచ్చిన వారికి పదవులు ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. గత ఏడాది ఏప్రిల్ మాసంలో జగన్ కేబినెట్ మంత్రులంతా రాజీనామా చేశారు. ఏప్రిల్ 11న కొత్త కేబినెట్ ప్రమాణం చేసింది. 13 మంది కొత్తవారికి సీఎం జగన్ తన కేబినెట్ లో అవకాశం కల్పించారు. అంతకు ముందు కేబినెట్ లో పనిచేసిన 11 మందికి మరోసారి కేబినెట్ లో కొనసాగే అవకాశం కల్పించారు. గత కేబినెట్ లో పనిచేసిన వారిని పార్టీ అవసరాల కోసం వినియోగించుకుంటున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల వరకు ఇదే కేబినెట్ ను కొనసాగించాలని జగన్ భావించారు. అయితే మంత్రుల పనితీరు ఇతర సమీకరణాలతో మళ్లీ మార్పులు చేస్తున్నారు.

# జిల్లాస్థాయి చదరంగం పోటీల విజేతలు



**నంద్యాల**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరాల లోపు బాల బాలికల చదరంగం పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.బహుమతి ప్రధానోత్సవంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, లయన్స్ క్లబ్ కోశాధికారి రత్న కుమార్ అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు,పతకాలు అందజేశారు. బాలికల విభాగంలో వరుసగా ఆళ్లగడ్డ కు చెందిన రిషితాబాయి,భారతి, నంద్యాల కు చెందిన చాహత్ ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించగా,నాలుగో స్థానంలో వెలుగోడు కు చెందిన దీక్ష శ్రీ ,బాలుర విభాగంలో వరుసగా నంద్యాలకు చెందిన హర్షవర్ధన్ ఆచారి,ఆళ్లగడ్డ కు చెందిన జ్యోతిష్ రెడ్డి,మాన్విత్ నాయక్ ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా, నాలుగో స్థానంలో మహమ్మద్ ఫర్హాన్ నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆర్బిటర్లు ఇమామ్ ,సుజాత పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## లక్ష్మణేశ్వర గ్రామంలో శివరాత్రి వేడుకలు

**నరసాపురం**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం లక్ష్మ ణేశ్వరం గ్రామంలో కొలువైన శ్రీ దుర్గా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటు న్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది . తే్రాయుగంలో లక్ష్మణుడు ఈ ఆల యంలోని శివలింగాన్ని ప్రతిష్టించినట్లు బ్రహ్మ పురాణం చెబుతుంది. రావణు డు ని సంహరించి రామ లక్ష్మణులు పాపం పరిహారార్థం తరుణోపాయం సూచించవలసిందిగా వశిష్ట మహర్షిని కోరగా వారిద్దరికీ ఇ మునీశ్వరుడు ముంజేతులు .కట్టి ఇవి ఎక్కడ జారిపడితే అక్కడ శివలింగాలని ప్రతిష్టమని సూచిస్తాడు . లక్ష్మణుడికి కట్టిన ముంజేత ఈ ప్రాంతంలో జారి పడినట్లు బ్రహ్మ పురాణంలో ఉన్నట్టు ఈ ప్రాంత ప్రజలు విశ్వసిస్తారు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా భక్తులు విశ్వసించి శివరాత్రి రోజున మొక్కులు తీర్చుకుంటారు.

## వైసీపీ నుండి టిడిపిలో చేరిక

**పత్తికొండ**

మద్దికెర మండలం ఎడవలి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శనివారం పత్తికొండ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కేఈ శ్యాంబాబు సమక్షంలో టిడిపిలో చేరాయి. గ్రామ టిడిపి నాయకులు నంది జయ రాముడు, ఆకుల వేణుగోపాల ఆధ్వర్యంలో పత్తికొండ కార్యాలయం చేరుకున్న వారికి టిడిపి కండువాలు కప్పి శ్యాంబాబు పార్టీలోకి ఆహ్వానించారు

# దొంగలు అరెస్టు

**పెనుగొండ**

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ స్టేషన్ పరిధిలో పలు చోరీల కు పాల్పడుతున్న నిందితులను పోలీ సులు అరెష్టు చేశారు.తూర్పు గోదా వరిజిల్లా ముక్కామల గ్రామానికి చెందిన అయ్యప్ప అనే వ్యక్తి వద్ద నుండి 70 గ్రాముల బంగారం 4 లక్షల విలువచేసే సోత్తును స్వాధీనం చేసు కొన్నారు.చెడు వ్యసనాలకు బానిసై వీళ్లు చోరీలకు బాట పట్టారని,పట్ట పగలు ఖాళీగా ఉన్నఇళ్ళలోకి చోర బడి చోరీ చేయ్యడంతో వీరిపై ఫిర్యా దు రావడంతో నిఘా పెట్టిన పోలీసు లు అరెష్టు చేశారు.

## మళ్లీ తెరపైకి కృష్ణా జలాలు రగడ

**హైదరాబాద్**

కృష్ణాజలాల గురించి చాలా కాలంగా సమస్యలు ఉన్నాయి. నీటి వినియోగానికి సంబంధించి వాస్తవంగా దక్కాల్సిన వాటా తమకు దక్కడం లేదని తెలంగాణ రాష్ట్రం వెల్లడించింది. ఈ క్రమంలోనే ఈ ఏడాదికి సంబంధించి కృష్ణా జలాల వాడకం పై కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ముందు పలు డిమాండ్‌లను ఉంచింది. ఇందులో ఒకటి ఈ ఏడాదికి సంబంధించి ఏపీ, తెలంగాణల కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించింది. కృష్ణా జలాల నీటిని రెండు రాష్ట్రాలు వాస్తవంగా వినియోగాన్ని నిర్ణయించాలని కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డును తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది.ప్రస్తుత నీటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కృష్ణా నీటి వినియోగాన్ని లెక్కించి రెండు రాష్ట్రాల వాస్తవ నీటి వినియోగాన్ని నిర్ణయించాలని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్‌ఎంబి)ని కోరింది. శుక్రవారం కేఆర్‌ఎంబీ త్రిసభ్య కమిటీ ముందు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ ప్రభుత్వ వాదనలు వినిపించారు. రెండు రాష్ట్రాలు నీటి వినియోగాన్ని లెక్కించడం ద్వారా ప్రతి ఒక్కరు వాస్తవంగా ఎంత నీటిని ఉపయోగించారు, ఎంత ఉపయోగించాల్సి ఉందో తెలుస్తుందని చెప్పారు. నీటి వినియోగంలో తెలంగాణకు సరైన వాటా రావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే తన కోటా కంటే ఎక్కువగా కృష్ణా నీటిని వినియోగించుకుందని ఇరిగేషన్ అధికారి బోర్డు దృష్టికి తీసుకొచ్చారుతెలంగాణకు ఇంకా 141 టీఎంసీలు వినియోగించుకునే అవకాశం ఉండగా, తెలంగాణ వాదనల అనంతరం ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి గైర్హాజరు కావడంతో కమిటీ సమావేశాన్ని వాయిదా వేసింది. తదుపరి సమావేశం మార్చిలో జరిగే అవకాశం ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. అయితే..కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ అధికంగా వాడుకుంటున్న విషయాన్ని తెలంగాణ లేవనెత్తుతోందని.. మరిన్ని కేటాయింపులతో భర్తీ చేయాలని డిమాండ్ చేసింది. తెలంగాణ వాదనలను ఆంధ్రప్రదేశ్ ఖండించింది. కేటాయింపుల్లో మార్పులు చేయాలని డిమాండ్ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య 50:50 శాతం కృష్ణా జలాలను కేటాయించాలని తెలంగాణ డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో ఈ నిష్పత్తిని 70:30 శాతానికి సవరించాలని ఏపీ పట్టుబట్టింది. కాగా, మార్చిలో జరిగే కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ) సమావేశంలో దీనిపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే.. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి విద్యుత్, నీటిని పంచుకునే విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య వాదనలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది డిసెంబర్ లో కృష్ణా జలాలపై కేఆర్‌ఎంబీ ఆలోచనను తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించిన సంగతి తెలిసిందే.

# గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితుడు అరెస్ట్

**నల్గొండ**




అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఆంతర్రాష్ట్ర నేరస్థుడిని నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేసారని జిల్లా యస్.పి కె.అపూర్వ రావు వెల్లడించారు. నిందితుడినుంచి 284 కె.జి ల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ 55 లక్షల రూపాయలు. ఒక కారు,మూడు సెల్ ఫోన్లు కుడా స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతర నిఘా వుంచారు. పెద్దవూర పోలీసులు విశ్వసనీయ సమాచారంతో వాహన తనిఖీలు నిర్వహించారు.

మాచర్ల ఆంధ్ర ప్రాంతం నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఒక హుండయ్ వెర్న నలుపు రంగు కారునను ఆపి తనిఖీ చేయగా, అందులో గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గమనించారు.

142 గంజాయి పాకెట్లను ఒక్కొక్కటి 2 కిలోలు మొత్తం 284 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, అందులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు.

నిందితుడు తమిళనాడు కు చెందిన శక్తి తనిగైరాజ. నర్సిపట్నంకి చెందిన వీర బాబు, కృష్ణ ల వద్ద నుండి ఒక్కొక్కటి 2 కిలోలు తూకం గల 142 గంజాయి పాకెట్లను తక్కువ దరకు తీసుకొని, తమ రాష్ట్రం నందు ఎక్కువ ధరకి అమ్మాలనే ఉద్దేశంతో కారులో పెట్టుకొని, రాజమండ్రి నుంచి తమిళనాడు వెళ్లే క్రమంలో బోలపల్లి టోల్ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, తప్పించుకొని టోల్గేట్ను ఢీకొట్టి, టోల్గేట్ ను దాటుకుని తన వాహనాన్ని దారి మళ్లించి మాచర్ల మీదుగా నాగార్జునసాగర్లోకి ప్రవేశించాడు.

అప్రమత్తమైన నాగార్జున సాగర్ పోలీసులు నాగార్జుననగర్లో అడ్డుకు నేందుకు ప్రయత్నించారు. చివరకు 20 నిమిషాల పాటు వెంబడించి పెద్దవూర వద్ద పట్టుకుని, 142 గంజాయి పాకెట్లతో పాటు ఒక కారు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## సోనూ సూద్ హార్ట్ ఎంత పెద్దదో బిగ్గెస్ట్ మండి ప్లేట్ అంతే పెద్దది...

## జిస్మత్ జైల్ మండి థీమ్ రెస్టారెంట్ ఓనర్స్ : గౌతమి, ధర్మ, గౌతమ్



భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను ఆతిధ్యం అందిస్తున్న “జిస్మత్ జైల్ మండి థీమ్ రెస్టారెంట్” అందరి మన్ననలు పొందుతూ దిన దినాభి వృద్ధి చెందుతున్న విషయం మనందరికీ తెలిసిందే.. తాజాగా కొండాపూర్ సర్కిల్ లో ఉన్న “జిస్మత్ జైల్ మండి థీమ్ రెస్టారెంట్” లో ఇండియాస్ బిగ్గెస్ట్ ప్లేట్ లంచ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన నటుడు సోనూ సూద్ ఈ బిగ్గెస్ట్ ప్లేట్ ను గ్రాండ్ గా లాంచ్ చేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమం లో నటి హిమజ, ఇన్స్టాగ్రామర్ పద్దు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.అనంతరం నటుడు సోనూ సూద్ మాట్లాడుతూ.. విభిన్న ఆహార రుచులకు హైదరాబాద్ కేరాఫ్ గా నిలుస్తుండడం చాలా సంతోషంగా ఉంది. బోజన ప్రియులకు విభిన్న రకాల వంటకాల రుచులను అందించేందుకు, జిస్మత్ జైల్ మండి థీమ్ రెస్టారెంట్ వారు వినూత్నంగా ఇప్పటి వరకు ఎవరూ ఆలోచించని విధంగా ఇండియాస్ బిగ్గెస్ట్ ప్లేట్ లంచ్ ఏర్పాటు చెయడం అభినందనీయమని అన్నారు.

జిస్మత్ మండి నిర్వాహకులు మాట్లాడుతూ :-అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు. ఈ రోజు మా జిస్మత్ లో ఇండియా లో అతి పెద్దదైన సోనూ సూద్ ప్లేట్ ను ఇంట్రడ్యూజ్ చేయడానికి ప్లాన్ చేయగా మేము అడిగిన వెంటనే సోనూ సూద్ గారు ఎంతో పెద్ద మనసు చేసుకొని మా రెస్టారెంట్ కు వచ్చి లాంచ్ చేసినందుకు వారికి మా ధన్యవాదములు. సోనూ సూద్ హార్ట్ ఎంత పెద్దదో మేము ప్రారంభిస్తున్న సోనూ సూద్ బిగ్గెస్ట్ ప్లేట్ మండి అంతే పెద్దది..ఇది మా రెస్టారెంట్ కు వచ్చే కస్టమర్స్ నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని బిగ్గెస్ట్ ప్లేట్ స్టార్ట్ చేయడం జరిగింది.దీనికి భోజన ప్రియుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇండియాలో ఇది బిగ్గెస్ట్ మండి ప్లేట్.8 ఫీట్ డయామిటర్ తో ఒకే సారి 15 నుండి 20 మెంబెర్స్ కూర్చొని తినవచ్చు. దీంట్లో చికెన్, మటన్ ఆన్ లిమిటెడ్.ధరలు కూడా అందరికీ అందుబాటు దరల్లోనే ఉంటాయి.హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, వైజాగ్, నెల్లూరులో, బెంగుళూరు లలో బ్రాంచీలు కలిగిన తమ జిస్మత్ మండి త్వరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా అనేక నగరాల్లో బ్రాంచిలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా యాగంటీశ్వరుని, పెద్దమ్మ ల కలశ ప్రతిష్ట

**తుగ్గలి**







మండల కేంద్రమైన తుగ్గలిలోని యాగంటీశ్వర దేవాలయం నందు భక్తులు శనివారం రోజున శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం రోజున ఉదయం యాగంటీశ్వర దేవాలయం నందు గంగపూజ ను నిర్వహించి,కలశాలతో గుడి చుట్టూ ప్రదక్షనలను నిర్వహించారు. అనంతరం కళశాలకు పూజలను నిర్వహించి గణపతి హోమం మరియు రుద్ర హోమాలను అర్చకులు నిర్వహించారు.అనంతరం యాగంటీశ్వరునికి భక్తులు అభిషేకాలను నిర్వహించారు.చివరిగా అర్చకులు యాగంటీశ్వరునికి అలంకరణ నిర్వహించి మహా మంగళ హారతిను ఇచ్చి భక్తులకు పంపిణీ చేశారు.అనంతరం యాగంటీశ్వర దేవాలయం గోపురం పైన, పెద్దమ్మ దేవాలయం పైన కలశాలను ప్రతిష్టించారు.మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాల నందు భక్తులు శివునికి అభిషేకాలను నిర్వహించి ఉపవాస దీక్షలతో మొక్కులను తీర్చుకున్నారు .మండల కేంద్రమైన తుగ్గలిలో శివరాత్రి జాగరణ సందర్భంగా అర్ధరాత్రి గ్రామంలో నందికోలు సేవను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు

## అందరం కలిస్తే...బీజేపీకి కష్టమే-జేడీయూ చీఫ్ నితీష్ కుమార్

**పాట్నా :**

2024 సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాల ఐక్యత కోసం బీహార్ సీఎం, జేడీయూ చీఫ్ నితీష్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ హా అన్ని ప్రతిపక్షాలు చేతులు కలపాలని కోరారు. యునైటెడ్ ఫ్రంట్ బీజేపీని 100 కన్నా తక్కువ సీట్లకు పరిమితం చేయగలదని అన్నారు. కాంగ్రెస్ తో పాటు విపక్షాలు హాజరైన ఓ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. వారు నా సూచనను స్వీకరించి కలిసి పోరాడితే బీజేపీని అధికారానికి దూరం చేయవచ్చని, ఒక వేళ ఈ సూచనను తీసుకోకుంటే ఏం జరుగుతుందో మీకు తెలుసని నితీష్ కుమార్ అన్నారు. పాట్నాలో జరిగిన సీపీఐ-ఎం 11వ మహాసభలో ఆయన మాట్లాడుతూ, తనకు ప్రధానమంత్రి కావాలనే ఆశలు లేవని, ఆ పదవికి పోటీదారునని కూడా మరోసారి పునరుద్ఘాటించారు. దేశాన్ని ఏకం చేయడం, విద్వేషానలు వ్యాప్తి చేసే వ్యక్తల నుంచి విముక్తి చేయడమే తన ఆశయం అని.. నాకు ఇంకేం వద్దని మేము మీతో ఉంటామని నితీష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, బీహార్ మాజీ సీఎం జీతన్ రామ్ మాంఝీ పాల్గొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రతిపక్షాలు చేతులు కలిపితే..భారీ మెజారిటీతో గెలవవచ్చని సూచించారు.

## లోకసభలో బిల్లు పాసై 9 ఏళ్లు

**హైదరాబాద్ :**

తెలంగాణ ఏర్పాటులో ఫిబ్రవరి 18 అత్యంత ముఖ్యమైన రోజుగా గుర్తింపు ఉంది. ఆ రోజే తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. అది 2014 ఫిబ్రవరి 18.. తెలంగాణ కొత్త చరిత్రకు నాంది పలికిన రోజు. ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లును లోక్ సభ ఆమోదించిన శుభదినమైన ఫిబ్రవరి 20న రాజ్యసభ కూడా బిల్లును ఆమోదించింది. అక్కడి నుంచి మార్చి 1, 2014 వరకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగింది. ఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలకు రూపు ఇస్తూ 2014 మార్చి 1న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు రాజముద్ర పడింది.

రాష్ట్రపతి ఆమోదం తర్వాత జూన్ 2వ తేదీని రాష్ట్ర అపాయింటెడ్ డేగా ప్రకటించడం అపూర్వమైన తరుణం. ఉద్యమ రథసారథి, ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో 2014 జూన్ 2న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తెలంగాణ బంగారు యాత్ర ప్రారంభమైంది. ఈ విషయాన్ని మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆనాటి ఫొటోను సోషల్ మీడియాలో జతచేసి సంతోషం వ్యక్తం చేశారు. ఆఫోటోలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మంత్రి శ్రీనివాస్ గౌడ పలువురు ఉన్నారు. నుదిటిపై గులాబీ రంగులతో లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోద ముద్ర వేయడంతో ఆనందంతో విజయం సాధించామని సంతోషంతో వున్న ఫోటోను షేర్ చేశారు. అయితే మంత్రి తన సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ గా మారింది.

## న్యాయం కోసం వినూత్న నిరసన

**హైదరాబాద్ :**

న్యాయం కోసం రైతు వినూత్న రీతిలో నిరసనకు దిగాడు ఓ రైతు. హైదరబాద్ ఇందిరా పార్కు ధర్నా చౌక్ నుండి నాగలి ఎత్తుకొని అర్ధనగ్నంగా, ఉరి తాడు చేతపట్టుకొని డిజీపీ కార్యాలయం వరకు నడుచుకుంటూ వచ్చాడు. నిరసన తెలిపాడు బాధిత రైతు గట్ల సురేందర్. వరంగల్ జిల్లా పోనకల్ గ్రామానికి చెందిన సురేందర్ భూమిని స్థానిక టిఆర్ఎస్ నాయకులు తప్పుడు పత్రాలు సృష్టించి.. తన తమ్ముడికి రాయించారని ఆరోపిస్తున్నాడు రైతు. పోలీసులను ఉన్నతాధికారులను కలిసినా న్యాయం జరగలేదని చెప్తున్నాడు రైతు సురేందర్.వారు సృష్టించిన దొంగ పత్రాలను మీరే పరిశీలించాలని డీజీపీ కోరుతున్నారు సురేందర్. వారు సృష్టించిన పత్రాలు సరైనవి అయితే తనను హైదరాబాద్ నడిబొడ్డున ఊరి తీయాలని కోరుతున్నాడు బాధిత రైతు. ఈ విషయంలో గవర్నర్, హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర డీజీపీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు రైతు సురేందర్. వినతిపత్రం అందజేసేందుకు బాధిత రైతును డీజీపీ కార్యాలయంలోకి అనుమతించలేదు పోలీసులు.

## గంట ఆలస్యంగా వందేభారత్ ట్రైన్

**హైదరాబాద్:**

రైల్వే ప్రయాణికులకు ముఖ్య గమనిక. వందే భారత్ రైలు షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారికంగా ప్రకటించింది. సికింద్రాబాద్ ? విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ రైలు సమయాల్లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం రోజు రైల్వే షెడ్యూల్‌లో మార్పు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. సికింద్రాబాద్ ? విశాఖపట్నంల మధ్య నడిచే 2084 నెంబర్ ట్రైన్ సికింద్రబాద్ నుంచి 15.00 గంటలకు బయలుదేరాల్సిన రైలు 16-02-2023 రోజున 16.15 గంటలకు బయలు దేరనుంది.దాదాపు గంటన్నర ఆలస్యంగా బయలుదేరనుంది. విశాఖ నుంచి బయలు దేరిన రైలు ఆలస్యంగా గమ్యాన్ని చేరుకోవడం కారణంగానే రైలు ఆలస్యమవుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉంటే వందే భారత్ రైలు షెడ్యూల్‌లో మార్పు చేయడం ఇదే తొలిసారి కాదు. గురువారం రోజు కూడా ఇలాగే సికింద్రాబాద్ నుంచి బయలుదేరే రైలు సమయాల్లో మార్పులు చేసిన విషయం తెలిసిందే.గురువారం సికింద్రాబాద్ నుంచి బయలు దేరిన వందే భారత్ రైలు ఏకంగా రెండు గంటలు ఆలస్యంగా బయలు దేరింది. ఇదిలా ఉంటే వందే భారత్ రైలుకు ప్రయాణికుల నుంచి ఆదరణ భారీగా లభిస్తోంది. అత్యధిక ఆక్యూపెన్సీతో రైళ్లు నడుస్తున్నట్లు ఇటీవలే దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన విషయం తెలిసిందే.

## సిక్కోలులో భారీ వాన

**శ్రీకాకుళం :**

శ్రీకాకుళం జిల్లాలో ఉదయం నుంచి.. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. జిల్లా వ్యాపంగా మబ్బులు అలుముకున్నాయి. శ్రీకాకుళం, టెక్కలి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాలలో ఓ మోస్తారు వర్షం పడింది. ఆ తరువాత కూడా అక్కడక్కడ చిరు జల్లులు పడుతున్నాయి. వర్షానికి శివరాత్రి సందర్భంగా ఆలయాల క్యూలైన్లలోని భక్తలు ఇబ్బందులు పడ్డారు. ఇది చలికాలం.. ఇప్పుడే ఎండలు ముదురుతున్నాయి. ఎండాకాలం చేరువలో ఉంది. ఈ సీజన్‌లో అకాల వర్షం అందర్నీ ఆశ్చర్యపరిచింది. మరో వైపు అకాల వర్షానికి రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని కొన్ని చోట్ల మినుములు,పెసలు, ఉలవలు వంటి పంటలు కోతలు పూర్తయ్యి పొలాల్లో ఎండుతున్నాయి.ఇకపోతే రాబోయే సమ్మర్‌లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎల్ నినో, లా నినో ఎఫెక్ట్‌తో ఈ ఎండాకాలంలో 45 నుంచి 48 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు కూడా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. వడగాల్పులు భారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. కాలుష్య పెరుగదలే.. పగటి ఉష్ణోగ్రతలు దారుణంగా పెరగడానికి కారణమని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# టార్గెట్ 70 అంటున్న కాంగ్రెస్

**హైదరాబాద్ :**

ఎన్నికల ఏడాదిలోకి వచ్చేసింది 'తెలంగాణ'..! వ్యూహాలకు ప్రతివ్యూహాలు.. కౌంటర్లకు రీకౌంటర్లు... విమర్శలకు ప్రతివిమర్శలు... అటు నుంచి సౌండ్... ఇటు నుంచి రీసౌండ్... సెటైర్లు.. సీరియస్ కామెంట్స్? అబ్బో ఇలా ఒకటి కాదు...ఎన్నెన్నో సిత్రాలు చూసే టైం దగ్గర పడింది..! ఇప్పటికే కౌంట్ డౌన్ స్టార్ట్ అయిపోయింది. రాజకీయ పార్టీలకు మాత్రం ఈ ఏడాది(2023) గట్టి సవాలే అని చెప్పొచ్చు! అసలే భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలు కదా...ఆ మాత్రం ఉంటుందిలే..! ప్రతి అడుగు పక్కాగానే కాదు ప్లాన్ తోనూ వేసే పనిలో ఉన్నాయి..! ఎలాగైనా హ్యాట్రిక్ విక్టరీ కొట్టాలని బీఆర్ఎస్ చూస్తుంటే... మిషన్ 90 అంటూ కమలనాథులు కార్యాచరణం సిద్ధం చేసుకున్నారు. అయితే ఇప్పుడిప్పుడే లైన్ లోకి వస్తున్న తెలంగాణ కాంగ్రెస్ కూడా.... ఓ నెంబర్ ను ఫిక్స్ చేసుకున్నట్లే కనిపిస్తోంది. దీంతో తెలంగాణ రాజకీయం రసవత్తరంగా సాగే దిశగా వెళ్తోంది.వచ్చే ఎన్నికల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ కూడా ఓ క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా పార్టీ సీనియర్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి.... రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ ఠాక్రేతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా వచ్చే ఎన్నికలపైనే చర్చ జరిగింది . ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి.... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ టార్గెట్ 70 సీట్లు అని కామెంట్స్ చేశారు. సింగిల్ గా పోటీ చేసే 70 సీట్లను గెలుస్తామని చెప్పుకొచ్చారు. సరిగ్గా ఈ కామెంట్స్ బట్టి చూస్తే... టీ కాంగ్రెస్ కూడా ఓ క్లారిటీతోనే ఉన్నట్లు అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి పోటీ ఉన్న నేపథ్యంలో... గెలిచే సీట్లపై పక్కాగా కన్నేయాలని హస్తం పార్టీ ఉన్నట్లు అర్థమవుతోంది. ఈ లెక్కన 70 సీట్లపై సీరియస్ గా ఫోకస్ చేసి విక్టరీ కొట్టేందుకు సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే సీనియర్ నేతలతో ఠాక్రే వరుసగా భేటీలు అవుతున్నారని తెలుస్తోంది. ఎన్నికల అజెండాపైనే సీరియస్ గా చర్చిస్తూ ముందుకు సాగుతున్నారు. విబేధాలను పక్కనబెట్టి....పార్టీ విజయానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. మరోవైపు పాదయాత్రలో కూడా రేవంత్ రెడ్డి... ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ ప్రజలను కోరుతున్నారు. వంద సీట్లలో కాంగ్రెస్ ను గెలిపించాలని చెబుతున్నారు నిజానికి రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో... బీఆర్ఎస్ విక్టరీ కొట్టి కుర్చీపై పాగా వేసింది. అయితే గత ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే... ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కంప్లీట్ గా వేరుగా ఉన్నాయి. ఆ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీల మధ్యే పోరు అన్నట్లు సాగిపోయింది...! కానీ ఈసారి జరిగే ఎన్నికల్లో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించటం లేదు. పక్కా త్రిముఖ పోరు అనే వాదన కూడా బలంగా ఉంది. కట్ చేస్తే కొత్త పార్టీలు లైన్ లోకి వచ్చేశాయి. ఆయా పార్టీల అధినేతలు కూడా పబ్లిక్ లో తెగ తిరిగేస్తున్నారు. పాదయాత్రలు కూడా చేస్తున్నారు. వారి ఎఫెక్ట్ ఉండటం మాత్రం ఖాయంగానే కనిపిస్తోంది..బీఆర్ఎస్, బీజేపీతో పాటు కాంగ్రెస్ కూడా ఎన్నికల మూడ్ లోకి వచ్చేశాయి. ఓవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్... ప్రత్యర్థులను మరోసారి బోల్తా కొట్టించేలా వ్యూహాలు రచిస్తున్నారు. ఇక బీజేపీ మాత్రం... వచ్చే ఎన్నికలపై చాలా ఆశలే పెట్టుకుంది. ఆ పార్టీ అధినాయకత్వంతో పాటు రాష్ట్ర నేతలు కూడా శ్రమిస్తున్నారు. అయితే మొన్నటి వరకు కాంగ్రెస్ విషయంమే కాస్త ఆందోళనకరంగా ఉండగా... ప్రస్తుత పరిణామాలతో ఎన్నికల యుద్ధానికి పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నట్లే కనిపిస్తోంది. విబేధాలను పక్కనబెట్టి పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే దిశగా అధినాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలిస్తున్నట్లే కనిపిస్తున్నాయి. తాజాగా కోమటిరెడ్డి చేసిన కామెంట్స్ ను కూడా పెద్దగా పట్టించుకోకుండా...కలిసిగట్టుగా పని చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# బాలికల వసతి గృహంలో సౌకర్యాల లేమి

**అనకాపల్లి**

వసతి గృహనికే కనీస వసతులు కరువైయ్యాయి. పేరుకే కస్తూరిభా వసతి గృహం కానీ అక్కడ అడుగడుగునా అసౌకర్యాలు రాజ్యమేలుతు న్నాయి. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల నిత్యం వేది స్తూ వారి ఆత్మస్థైర్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తు న్నాయి. మంత్రికి చెందిన ఇలాకలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం లో స్పందన లేకపోవడం విస్మయనానికి గురి చేస్తోంది.
స్నానపు గదులు లేక తెల్లవారక ముందే దుప్పట్లు అడ్డుగా తాళ్లతో కట్టుకొని వసతి గృహం లైట్లు ఆఫ్ చేసి అక్కడి విద్యార్థినులు స్నానాలు ఆచరిస్తు న్నారు. అనకాపల్లి జిల్లాలో ఎస్. రాయవరం మండలం లింగరాజు పాలెం కస్తూరిభా వసతి గృహం విద్యార్థి నుల దుస్థితి ఇది. ఇలాంటి దారుణ పరిస్థితులు ఇక్కడ వున్నా ఏ అధికారికి, ప్రజాప్రతినిధికి తెలియదంటే ఎంతమాత్రం సమంజసం కాదు. తాము పరీక్షలలో పాస్ అవుతామనే నమ్మకం కూడా లేదని వాపోతున్నా రు. టీచర్లు మీకు ఏమి చెప్పడం లేదని, తల్లిదండ్రుల కలలు నెరవేర్చలేమని భోరున విలపిస్తున్నారు. అయి తే ఇదేదో మారుమూల పల్లె ప్రాంతం కాదు. ఆంధ్రప్రదేశ్ లో ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నియోజకవర్గంలో ఓ ప్రాంతమిది. బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి నిల కన్నీటి గాధ. మరి ఇలాంటి దుస్థితి ఇక్కడ కనిపి స్తుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు ధర్జాగా తలెత్తు కొని ఎలా తిరుగుతున్నారో.. వారికే తెలియాలి. లింగరాజు పాలెం కస్తూరిభా వసతి గృహం లో పదవతరగతి విద్యార్థిని మాటలు ఆలకిస్తే తల్లిదం డ్రులే కాదు.. మానవత్వం ఉన్న ఎవరైనా గుండె కరుగు తోంది. ప్రభుత్వ కస్తూరిభా వసతి గృహం పేరుకే గాని ఎటువంటి సౌకర్యాలు లేవని విద్యార్థినులు కన్నీటి పర్యంతమవుతున్నారు. స్నానాల గదులు లేక ఆరు బయట స్నానాలు చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యా యులు విద్య నేర్పే విషయంలో కూడా ఏమాత్రం అభివృద్ధి లేదు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదంటున్నారు. ఫిర్యాదులు చేస్తున్నామని కక్షసాధింపుచర్యలకు పూనుకుంటున్నారని,చెప్పు కోలేని అనేక సమస్యలు వున్నాయని, పరిష్కరించే నాధుడు లేదని అంటున్నారు. ఉపాధ్యాయులు ఈ ఏడాది పదవతరగతి పరీక్షలు రాయలేమని, కనీసం వసతి గృహాల సమస్యలు ప్రభుత్వం దృష్టికెళితే భవిష్యత్లో విద్యార్థులకు మేలు జరుగుతుందని సమస్యలను వెల్లడి చేస్తున్నామని విద్యార్థులు బోరున విలపించారు.
ఏపీ ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నియోజకవర్గం అనకాపల్లిలో కస్తూర్బా వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. దింతో విద్యార్థినుల పరిస్థితి దుర్భరం గా ఉంది. కనీస వసతులు లేకపోవడంతో దయనీయ పరిస్థితి నెలకొంది. సాధారణంగా ప్రభుత్వ వసతి గృహాల్లో కొద్దిపాటి లోపాలు ఉన్నా విద్యార్థులు సర్దుకుపో తుంటారు. కాని ఇక్కడి వసతి గృహం పరిస్థితి మరీ దారుణంగా ఉందని విద్యార్థినులు కన్నీటి పర్యంతమ వుతున్నారు.
ఇప్పటికైనా కస్తూర్బా వాస్తు గృహం లో సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రిటైర్డైన వారికే అందలం...

**హైదరాబాద్ :**

తెలంగాణలో బ్యూరోక్రాట్ల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పదవీ విరమణ చేసిన ఐఏఎస్, ఐపీఎస్ లకే ఆయన పెద్ద పీట వేస్తుండటంతో అధికారుల్లో అసంతృప్తి అండర్ కరెంట్ గా రగులుతోంది.సర్వీసులు ఉన్న అధికారులను పక్కన పెట్టి మరీ పదవీ విరమణ చేసిన వారినే ఆయన అందలం ఎక్కిస్తున్నారన్న భావన చాలా మంది అధికారులు ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు ఇష్టం ఉన్న అధికారులు పదవీ విరమణ కాగానే వారికి సలహాదారు పదవో, లేదా పదవీ విరమణ చేయడానికి ముందు వారు నిర్వహించిన వాఖలో బాధ్యతలను అప్పగించడంతో సర్వీసులో ఉన్న అధికారుల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటుంది. ముఖ్యమంత్రి వ్యవహారాలను చూసే ముఖ్య కార్యదర్శి సైతం రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసరే. ముఖ్యంగా రాష్ట్ర విభజన తరువాత అంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా మారిన తరువాత కేసీఆర్ ఈ కొత్త ట్రెండ్ ను తీసుకు వచ్చారని అంటున్నారు. ఆర్థిక, ప్రజాపంపిణీ, సాధారణ పరిపాలన, పశు సంవర్ధక శాఖల్లో పదవీ విరమణ చేసిన వారే అదే హోదాలో కొనసాగుతున్నారు. అయితే రాష్ట్ర విభజన నాటికి 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రం ఆ తరువాత 32 జిల్లాల రాష్ట్రంగా మారడంతో ఐఏఎస్ ల కొరత కారణంగానే రిటైర్డ్ అధికారులను కొనసాగించాల్సి వచ్చిందన్న వాదన వినిపిస్తున్నా... రాష్ట్రంలో పని చేస్తున్న చాలా మంది ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెట్టడంపై విమర్శలు వినవస్తున్నాయి.

### సలహాదారుడిగా సోమేష్ కు బాధ్యతలు..?

తెలంగాణ మాజీ సీఎస్ సోమేష్ కుమార్ కోర్టు తీర్పు కారణంగా తెలంగాణ బాధ్యతల నుంచి రిలీవ్ అయిన ఆయన గత నెల 12న అమరావతికి వెళ్లి ఏపీ కేడర్‌లో రిపోర్టు చేశారు. అయితే అప్పుడే ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుంటారన్న ప్రచారం జరిగింది. ఇప్పుడు అదే జరిగింది. వాస్తవానికి సోమేశ్ కుమార్ తెలంగాణలో కొనసాగింపును రద్దు చేస్తూ గత నెలలో తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన వెంటనే సోమేశ్‌కుమార్ స్వచ్ఛంద విరమణకు మొగ్గు చూపుతారన్న ప్రచారం జరిగిందిఅయితే సాంకేతిక కారణాల దృష్ట్యా సోమేష్ కుమార్ గత నెల 12న ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేశారు. ఇప్పుడు స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. ఇప్పుడు ఆయనకు తెలంగాణ సర్కార్ ఏదో ఒక పదవి ఇచ్చి అకామిడేట్ చేస్తుందని పరిశీలకులు అంటున్నారు. తెలంగాణ ముఖ్య మంత్రితో సత్సంబంధాల కారణంగా ఆయనకు ఏదో ఒక సలహాదారు వంటి పదవి, తేదా బీఆర్ఎస్ లో చేరి క్రియాశీలంగా వ్యవహరించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు. అయితే విశ్వసనీయ సమాచారం మేరకు..తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా దాదాపు మూడేళ్ల పాటు పనిచేసిన సీఎస్ సోమేశ్ కుమార్ కు తెలంగాణ సీఎం ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఎందుకంటే తెలంగాణ సీఎస్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించినంత కాలం ఎక్సయిజ్, కమర్షియల్ టాక్సెస్ కార్యదర్శిగానూ కొనసాగారు. ఇప్పుడు కూడా ఆయనకు ఆ బాధ్యతలను కేసీఆర్ అప్పగించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ఈ శాఖల బాధ్యతలను సోమేశ్‌కు అప్పగిస్తారని పరిశీలకులు అంటున్నారు. ఇప్పటికీ.. సోమేష్ కుమార్ తెలంగాణ బాధ్యతల నుంచి రిలీవ్ అయి ఏపీకి వెళ్లిపోయిన తరువాత కూడా ఇప్పటి వరకూ ఆ శాఖల బాధ్యతలను ఇప్పటివరకు వేరే ఎవరికీ అప్పగించకపోవడంతో సోమేష్ అనుభవం దృష్ట్యా ఆయననే చూసుకోమనే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎన్నికల సంవత్సరం కావడం, కేంద్రం నుంచి సహకారం కరవైన నేపథ్యం, కారణంగా సొంత ఆర్థిక వనరులపైనే రాష్ట్రం ఆధారపడాల్సిన పరిస్థితి. దీంతో సోమేష్ కుమార్ కు రాష్ట్రానికి వనరులు సమకూర్చే బాధ్యత అప్పగిస్తారని అంటున్నారు. కీలక బాధ్యతలు అప్పగించడానికి కేసీఆర్ నిర్ణయించుకున్నారనీ, అందుకోసమే ఇప్పటికే ప్రస్తుతం సెక్రటేరియెట్ గా ఉన్న బూర్గుల రామకృష్ణారావు భవన్ లోనే సోమేష్ కోసం ఛాంబర్ రెడీ అవుతోందని అధికారులలో జోరుగా చర్చ సాగుతోంది. గతంలో సీఎస్‌గా పనిచేసి రిటైర్ అయిన రాజీవ్‌శర్మను ముఖ్య సలహాదారుగా, ఎస్కే జోషిని సాగునీటిపారుదల శాఖ సలహాదారుగా కేసీఆర్ నియమించిన సంగతిని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు.

# జోగులాంబకు కవిత

**మహబూబ్ నగర్ :**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్‌లోని బాలబ్రహ్మేశ్వర స్వామిని ఎమ్మెల్సీ కవిత జోగులాంబ దర్శించుకున్నారు. బాలబ్రహ్మేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న కవితకు అర్చకులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఎమ్మెల్సీ కవితకు వేద అనువాదాన్ని అందించారు. అధికారులు ప్రసాదాలు అందజేశారు. అయితే స్వామిని దర్శించుకునేందుకు ఎమ్మెల్సీ కవిత కారులో ఉదయం పయనమయ్యారు. ఉదయం సూర్య కిరణాలను తన మొబైల్ బంధించి కారులో ప్రయాణిం చేస్తూనే చూపిస్తూ వీడియో తీశారు. ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. సోషల్ మీడియాలో ప్రయాణం చేస్తున్న వీడియోను పోస్ట్ చేస్తూ మహా శివరాత్రి సందర్భంగా అలంపూర్ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి బయలుదేరారు !! మీ అందరికీ, సంతోషం చేరుకూరాలని కోరుకుంటూ.. మహా శివ రాత్రి శుభాకాంక్షలు !! అంటూ పోస్ట్ చేశారు. సూర్య కిరణాలు తన వేలుతో చూపిస్తూ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.
రోడ్డు మార్గంలో తుంగభద్ర నది ఒడ్డున జోగులాంబ ఆలయం 5వ శక్తిపీఠం అని, స్థానిక జానపద కథలు, బ్రహ్మదేవుడు ఇక్కడ తపస్సు చేసాడని పేర్కొన్నారు. శివుడు 9 విభిన్న రూపాలలో కనిపిస్తాడని తెలిపారు. కాబట్టి ఈ పురాతన ఆలయ పట్టణంలో 9 శివాలయాలు, ఒక దేవి ఆలయం ఉన్నాయని కవిత తన సోషల్ మీడియాలో ఆ టెంపుల్ ఫోటోను షేర్ చేశారు.

# మినీ ఇండియా రేసులో బీఎస్పీ...

**అదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలోని సిర్పూర్ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. ఒక్కసారి ఇక్కడ గెలిస్తే చాలు రెండోసారి కూడా వాళ్లదే విజయం. ఇది తథ్యం అంటారు ఇక్కడి ఓటర్లు. అంతేకాదు శాసనసభ నియోజకవర్గం తొలి నెంబర్ ఈ అసెంబ్లీ సెగ్మెంట్ కి దక్కడం మరో విశేషం. అలాంటి ఈ నియోజకవర్గం ఇప్పుడు టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది. సిర్పూర్.. ఈ పేరు వినగానే వెంటనే పేపర్ మిల్లు గుర్తుకువస్తుంది. సిర్పూర్ - కాగజ్ నగర్ పేపర్ మిల్లుకి పేరు గాంచింది. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఇది కొమురం భీం జిల్లా కిందకు వచ్చింది. సిర్పూర్ తో పాటు ఆసిఫాబాద్ నియోజవర్గం కూడా ఆ జిల్లా పరిధిలోనిదే. కౌతల, బెజ్జూర్, కాగజ్ నగర్, సిర్పూర్, దహేగావ్, పెంచికల్ పేట్, చింతలమానేపల్లి మండలాలతో ఏర్పడిన ఈ నియోజవర్గంలో దాదాపు లక్షన్నర వరకు ఓటర్లు ఉంటారు. గిరిజనులు ఎక్కువగా ఉండే ఈ నియోజకవర్గంలో ఇంతకుముందు టీడీపీ - కాంగ్రెస్ ల మధ్య ప్రధాన పోరు ఉండేది. అయితే తెలంగాణ రాష్ట్ర విభజనతో టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ఇక్కడ బలం పుంజుకుంది. గత ఎన్నికల్లో గులాబీపార్టీ నుంచి కోనేరు కోనప్ప విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో బహుజన సమాజ్ వాదీ నుంచి గెలుపొందిన కోనేరు కోనప్ప ఆ తర్వాత బీఆర్ఎస్ లో చేరారు. అప్పటి నుంచి సిర్పూర్ ఎమ్మెల్యేగా ఉన్న కోనేరు కోనప్ప రానున్న ఎన్నికల్లో గెలుపొందుతారా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.సిర్పూర్ ఓటర్లకు వరసగా రెండుసార్లు అభ్యర్థులను గెలిపించే ఆనావాయితీ ఉంది. ఈ లెక్కన చూసుకుంటే కోనేరు కోనప్ప రెండుసార్లు గెలిచారు కాబట్టి వచ్చే ఎన్నికల్లో ఆయన విజయం సాధిస్తారా లేదా అన్నది ఓటర్లపై ఆధారపడి ఉంటుంది. ఇక నియోజకవర్గం విషయానికొస్తే అధికారపార్టీ తరపున కోనేరు ఆశించిన స్థాయిలో పనిచేయలేదన్న టాక్ ఉంది. భూ కబ్జాలు, అవినీతి ఆరోపణలు కోనేరు కోనప్పపై ఉన్నాయి. పట్టణంలో డంప్ యార్డ్ కోసం కేటాయించిన స్థలాన్ని అధికార పార్టీ అండదండలతో వెంచర్లుగా మార్చి అమ్మేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నా ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న వాదన ఉంది. అంతేకాదు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదన్న అసంతృప్తి ప్రజల్లో ఉంది. అలాగే కొన్ని నెలల క్రితం అటవీభూముల సాగు విషయంలో కోనేరు కోనప్ప సోదరుడు అటవీశాఖ అధికారులపై కర్రలతో దాడులకు దిగడం రాజకీయ వివాదంగా మారింది.మరోవైపు ప్రాణహిత ప్రాజెక్టు ఇంతవరకు పూర్తికాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టుతో దీని పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. దాదాపు 1 5ఏళ్లుగా ప్రాజెక్టు కోసం ఎదురుచూసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావాసుల కల కలగానే మిగిలిపోతోంది. ఫలితంగా తాగు, సాగునీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇక విపక్షాల విషయం కొస్తే ఇక్కడ బీజేపీ కన్నా బీఎస్పీ హవా ఎక్కువగా ఉంది. 2014 ఎన్నికల్లో బీఎస్పీ నుంచే కోనేరు కోనప్ప గెలిచి బీఆర్ఎస్ లో చేరారు. ఇక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గమే ఎక్కువగా ఉంటుంది. దీంతో ఆ ఓట్లే కీలకంగా మారడంతో రాజకీయపార్టీల చూపంతా ఆ వర్గంపై పడింది. తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వచ్చే ఎన్నికల్లో ఈ నియోజవర్గం నుంచి పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. తన సామాజిక వర్గం నుంచి కాకుండా జనరల్ కేటగిరిలో పోటీ చేయాలన్న ప్లాన్ లో ఉన్నారట. ఆ కోణంలో ఇప్పటికే నియోజకవర్గంపై పట్టుసాధించే ప్రయత్నాలకు వ్యూహరచన చేశారని ప్రచారం. కార్యకర్తలు, జిల్లా నేతలతో సమావేశమై భవిష్యత్ కార్యచరణకు దిగుతున్నాని తెలుస్తోంది. అదీకాకుండా సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు ఉండటంతో కార్మిక కుటుంబాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. మినీ ఇండియాగా పిలవబడే సిర్పూర్ లో దేశంలోని అన్నీ ప్రాంతాల ప్రజలు ఇక్కడ నివసిస్తారు. ఒక్కో రాష్ట్రం వారిది ఒక్కో కాలనీ ఉందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణేతరుల ప్రభావం కూడా ఎక్కువగా ఉంటుంది. సిర్పూర్ - కాగజ్ నగర్ ఫ్యాక్టరీ కారణంగా ఇక్కడ స్థిరపడినవారు ఎక్కువే ఉన్నారు.ఇంకోవైపు బీజేపీ బలపడటానికి ఇతర పార్టీల నుంచి వచ్చే నేతలను రారమ్మని ఆహ్వానిస్తోంది. జిల్లా కాంగ్రెస్ నుంచి కీలకనేతలు కొందరు ఇప్పటికే బీజేపీలో చేరారు.

# ఏడుపాయల కొండగట్టు తరహాలో అభివృద్ధి

**మెదక్ :**



యాదాద్రి, కొండగట్టు తరహా ఏడుపాయలు ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి హరీష్ రావు అన్నారు. మెదక్ జిల్లా ఏడుపాయల ఆలయంలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దుర్గమ్మ తల్లికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను మంత్రి హరిశ్ రావు సమర్పించారు. వేద పండితుల నడుమ పూర్ణ కుంభంతో మంత్రికి స్వాగతం పలికారు ఆలయాధికారులు. వనదుర్గ సన్నిధిలో మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఏడుపాయలకు ప్రతియేటా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుందని అన్నారు. యాదాద్రి ని అద్భుతంగా తీర్చిదిద్దామని, కొండగట్టుకు రూ 1000 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాలను తెలంగాణ సర్కార్ అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు గర్వించే సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ బడ్జెట్ లో దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామని, వేద పండితులు, బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేస్తుందని మంత్రి అన్నారు. దేవాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషిచేస్తున్నామని, హిందుధర్మ పరిరక్షణకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు మంత్రి హరీష్ రావు.వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల దేవాలయానికి భక్తులు పోటెత్తారు. మహా శివరాత్రి పండుగ సంధ్బంగా చారిత్రక కట్టడమైన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమై భక్తులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు మహా వైభముగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునుండే రుద్రేశ్వరుడికి అభిషేకం చేసేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయానికి వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ అధికారులు. వెయ్యి స్తంభాల గుడికి ఎక్కువ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యం నగరం ట్రాఫిక్ ను మళ్లించారు పోలీసులు. వరంగల్ సిటీతో పాటు పలు ప్రాంతాల్లో మహాశివరాత్రి సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రేపు ఉదయం వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని, ప్రజలందరూ సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. వెయ్యి స్తంభాల గుడి దగ్గర భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# త్వరలో ఏజెంట్' మ్యూజికల్ బ్లాస్ట్



యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డిల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఏజెంట్'. ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతుంది. ఇటీవల విడుదల చేసిన రిలీజ్ డేట్ వైల్డ్ యాక్షన్ గ్లింప్స కూడా క్యూరీయాసిటీని పెంచింది.

ఈ రోజు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలోనే ఏజెంట్ మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయబోతున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. చార్ట్ బస్టర్ కంపోజర్స్ హిప్‌హాప్ తమిళ సంగీతం అందించిన ఏజెంట్ ఎక్స్ టార్డినరీ సాంగ్స్ ని గ్రాండ్ విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఏజెంట్ బ్రాండ్ న్యూ పోస్టర్ లో అఖిల్ టెర్రిఫిక్ గా కనిపించారు.

ఈ సినిమా కోసం స్టైలిష్ మేక్ఓవర్ అయ్యారు అఖిల్. సురేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని యూనిక్ స్పై థ్రిల్లర్ గా రూపొందించారు. సాక్షి వైద్య అఖిల్ కు జోడిగా నటిస్తోంది. మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. రసూల్ ఎల్లోర్ కెమరామెన్ గా పని చేస్తుండగా, హిప్ హాప్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రానికి కథను వక్కంతం వంశీ అందించారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

అజయ్ సుంకర, దీపా రెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలౌతుంది.

# మాధవే మధుసూదనా'ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన కింగ్ అక్కినేని నాగార్జున




బొమ్మ దేవర శ్రీదేవి సమర్పణలో సాయి రత్న క్రియేషన్స్ పతాకంపై తేజ బొమ్మ దేవర, రిషిక లోక్రే జంటగా బొమ్మ దేవర రామచంద్ర రావు దర్శక, నిర్మాణ సారధ్యంలో తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలో సినీ ప్రముఖుల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. పూజా కార్యక్రమానికి హీరో నాగ చైతన్య ముఖ్య అతిథిగా వచ్చి ఆల్ ది బెస్ట్ చెప్పిన సంగతి తెలిసిందే.

అయితే ఇప్పుడు ఈ మూవీ ప్రమోషన్స్ కార్యక్రమాలు పెంచేశారు. ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. కింగ్ అక్కినేని నాగార్జున చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేయించారు మేకర్లు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ.. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ బాగుందని, అందరినీ మెప్పించేలా ఉందని ప్రశంసించారు. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

ఇక ఈ మోషన్ పోస్టర్‌లో సంగీతం, ఆర్ఆర్ వినసొంపుగా ఉంది. చూస్తుంటే.. ఈ సినిమాలో అందమైన ప్రేమ కథను తెరపై ఆవిష్కరించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఈ సినిమాకు వికాస్ బాడిస అందించిన సంగీతం మేజర్ హైలెట్ అవ్వనున్నట్టుగా కనిపిస్తోంది. వాసు సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉంది. ఉద్దవ్ ఎస్ బి ఈ సినిమాకు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్లు ప్రకటించనున్నారు.

నటీ నటులు: తేజ బొమ్మ దేవర, రిషిక లోక్రే, జయ ప్రకాష్, శైలజా ప్రియ, మెకా రామకృష్ణ, నవీన్ నేని, రవి శివ తేజ, మాస్టర్ అజయ్, అంజలి, శ్రీ లత తదితరులు

# రెబల్ స్టార్ ప్రభాస్, నాగ్ అశ్విన్ 'ప్రాజెక్ట్ కె' జనవరిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల




రెబల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ల ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ 'ప్రాజెక్ట్ కె' దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న సినిమాలలో ఒకటి. ప్యాన్ వరల్డ్ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ సినిమా కోసం మేకర్స్ పర్ఫెక్ట్ రిలీజ్ డేట్ ని ఖరారు చేశారు. ప్రాజెక్ట్ కె జనవరి12, 2024న సంక్రాంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

యుద్ధ సన్నివేశంలో విడుదల చేసిన అద్భుతమైన రిలీజ్ పోస్టర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. ముగ్గురు వ్యక్తులు భారీ చేతికి తుపాకీని గురిపెట్టి చూస్తున్నారు. బ్యాక్‌డ్రాప్‌లో మైదానంలో ఆయుధాలతో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. ప్రపంచం ఎదురుచూస్తోంది... అని పోస్టర్ పై రాసివుంది. ఇండియాలో అత్యంత ఖరీదైన చిత్రంగా నిలిచిన ఈ అద్భుతమైన సినిమా విడుదల కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది.


దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచ స్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్‌గా ఈ సినిమా మరో లెవల్‌గా ఉండబోతోంది.

విజయవంతంగా 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ నిర్మాణంలో ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అశ్విని దత్ నిర్మాత.

బాలీవుడ్ నటి దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా, బిగ్ బి అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. మేకర్స్ గతంలో ప్రభాస్, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణెల ప్రీ-లుక్ పోస్టర్‌లను వారి పుట్టినరోజుల సందర్భంగా విడుదల చేశారు.

చిత్ర యూనిట్ త్వరలో భారీ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.

# 'రామబాణం'లా దూసుకొస్తున్న గోపీచంద్..



మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ లో 'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ల తర్వాత వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'రామబాణం'. వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో ఈ చిత్రం రూపొందుతోంది. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

'రామబాణం'లో విక్కీ అనే పవర్ ఫుల్ పాత్రలో గోపీచంద్ కనిపించనున్నారు. మహా శివరాత్రి కానుకగా శనివారం సాయంత్రం ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. 'విక్కీస్ ఫస్ట్ యారో' పేరుతో విడుదల చేసిన ప్రత్యేక వీడియో విశేషంగా ఆకట్టుకుంటోంది. కథానాయకుడిది రామబాణంలా దూసుకుపోయే స్వభావమని తెలిపేలా చేతికి బాణం లాకెట్ ధరించి అదిరిపోయే ఫైట్ తో గోపీచంద్ ఎంట్రీ ఇచ్చారు. ఆయనకు సరైన యాక్షన్ సినిమా పడితే ఏ రేంజ్ లో చెలరేగిపోతారో కేవలం కొన్ని సెకన్ల వీడియోతోనే చూపించారు దర్శకుడు శ్రీవాస్. అలా అని ఇది పూర్తి యాక్షన్ ఫిల్మ్ కాదు.. తమ గత చిత్రాల తరహాలో ఎంటర్టైన్మెంట్ కూడా ఉంటుందని తెలిపేలా కొసమెరుపుతో ముగించారు. చిన్నోడా అనే వాయిస్ రాగానే కథానాయకుడు సౌమ్యంగా అమృత నిలయంలోకి ప్రవేశించడం ఆకట్టుకుంది. వీడియోలో కథానాయకుడి పాత్రలో చూపించిన వ్యత్యాసానికి తగ్గట్లుగా మిక్కీ జే మేయర్ అందించిన నేపథ్య సంగీతం మెప్పించింది.లక్ష్యం, లౌక్యం వంటి విజయవంతమైన చిత్రాల తరువాత గోపీచంద్, శ్రీవాస్ లు కలయికలో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ కావడంతో చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ రెండు సినిమాలను మించేలా ఉండాలని శ్రీవాస్ ప్రత్యేక శ్రద్ధతో ఈ చిత్రాన్ని తీర్చి దిద్దుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు సామాజిక సందేశం కూడా మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రమిది. ఈ చిత్రంలో సరికొత్త గోపీచంద్‌ను చూడబోతున్నారు. గోపీచంద్ 30వ చిత్రం గా వస్తున్న ఈ సినిమాని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేతలు టి.జి. విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల వ్యయానికి వెనకాడకుండా ప్రముఖ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణులతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి కథని భూపతి రాజా అందించగా, ఛాయాగ్రహకుడుగా వెట్రి పళని స్వామి, సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్ వ్యవహరిస్తున్నారు. చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రల్లో సచిన్ ఖేడ్ ఖర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2023 వేసవి కానుకగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950